

ప్రజా సమస్యలు విస్మరించిన ప్రభుత్వాలు

సీఎల్పీ నేత బట్టి విక్రమార్క

నవతెలంగాణ-జనగామ

ప్రజా సమస్యలను మరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డబ్బులు దండుకోవడమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నాయని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మండిపడ్డారు. సీఎల్పీ నేత చేపట్టిన పాదయాత్ర శుక్రవారం జనగామ జిల్లా లోని తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామానికి చేరుకుంది. విడిది అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రానికే తలమానంగా ఉండేలా నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అవుటర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషల్ ఎయిర్ పోర్టు తీసకొచ్చారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకొచ్చాక కొత్తగా ఏ ఒక్క ప్రాజెక్టు చేపట్టి ఎకరానికి నీరందించిన పాపాన పోలేదన్నారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిని పట్టించుకోని ప్రభుత్వం అవుటర్ రింగు రోడ్డును 30 ఏళ్లపాటు టోల్ వసూలు చేసుకేందుకు ఓ ప్రయివేట్ కంపెనీతో అగ్రిమెంట్ చేసుకుందన్నారు. అపారమైన వనరులు, అద్భుతంగా వస్తున్న పన్నులతో అభివృద్ధ చేసుకునే అవకాశం ఉన్నా.. మిగులు బడ్జెట్‌ను నాశనం చేసి రూ.5 లక్షల కోట్లు అప్పులు చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందినకాడికి అమ్మేసే ప్రయత్నం చేస్తోందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న భూములను అమ్ముతున్నారని చివరకు గత ప్రభుత్వాలు పేదలకు అసైండ్ చేసిన భూములను వదలడం లేదన్నారు. ఇంతటి దోపిడీ స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ, ఎక్కడా లేదన్నారు. దేశాన్ని తెలంగాణ మోడలతో అద్భుతంగా పాలన చేస్తామని అంటున్నారని, అసలు తెలంగాణ మోడల్ అంటే లిక్కర్, కాళేశ్వరం, భగీరథ, మిషన్ కాకతీయ స్కాములు, హైదరాబాద్ భూముల అమ్మకాలా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పారుతున్న నీళ్లు, ఎస్సారెస్పీ, కడెం, దేవాదుల ఎత్తిపోతల పథకం, శ్రీపాద ఎల్లంపల్లి, జూరాల, నెట్టెంపాడు, కోయల్ సాగర్, కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ శ్రీశైలం, నాగార్జున సాగర్, భీమాసాహా అనేక ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ఈ పదేళ్లో కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. దశాబ్దకాలంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్ప లేకపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనాన్ని, కేంద్ర బీజేపీ ప్రభుత్వ మతతత్వ విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేసేందుకు ఈ పాదయాత్ర ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ అధ్యక్షులు కొన్నాల లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


కాళేశ్వరం దేవస్థానం భూముల సర్వే పూర్తి

చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు

నవతెలంగాణ-మహదేవపూర్




కాళేశ్వరం దేవస్థానం భూముల సర్వే పూర్తి అయినట్టు చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం తాసిల్దార్ మాధవి సర్వేయర్‌ను పంపించి భూమి హద్దులు నిర్ణయించారు. దేవస్థానం భూములు సర్వే నెంబర్ 31,32 లలో మొత్తం 10.30 ఎకరాలు ఉన్నాయని, ఇందులో ఎకరం గోదావరిలో మునిగి పోయిందని, 9 ఎకరాలు చదును చేయడం జరిగిందిదని వారు తెలిపారు. 3.20 ఎకరాలు పార్కింగ్ కి కేటాయించామని తెలిపారు. మిగతా 6 ఎకరాలు సాగులోకి తీసుకువచ్చినట్టు చెప్పారు. త్వరలోనే టెండర్ పిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం దేవస్థానం ఈఓ మహేష్, కాళేశ్వరం ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, డైరెక్టర్లు అడుప సమ్మయ్య కామిడీ రామ్ రెడ్డి, దేవుడా శ్యాంసుందర్, ప్రశాంత్ రెడ్డి, బీ రాజయ్య, మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ శ్రీనివాస్‌రావు, నాయకులు పెండ్యాల మనోహర్, అన్నరి ప్రకాష్, మోహన్ రెడ్డి, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

శనివారం 29 ఏప్రిల్ 2023

తల్లి కోసం తనయుడి పోరుబాట..

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మద్దతు

నవతెలంగాణ-గణపురం



సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు సమ్మె బాట పట్టారు. పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆమె మూడు సంవత్సరాల బాబు తల్లి సమ్మె చేస్తుండగా ఆమెకు సంఘీభావంగా ఆయన ప్ల కార్డు పట్టుకొని సమ్మెలో కూర్చోవడం చర్చనీయాంశంగా మారింది. తాము సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి హామీ రాకపోవడంతో ఈ సమ్మె చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులు పేర్కొన్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఈ సమ్మె విరమించమని భీష్మించి కూర్చున్నారు. శరత్, పుప్పాల శ్రీకాంత్, ముక్కెర హేమంత్, సాయిని రమేష్, శఫీ, రాజు, అజయ్, నరేష్, రాకేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు.. సీఎం వార్నింగ్



◆ ఆసక్తికరంగా మారిన సిట్టింగ్‌ల వ్యవహారశైలి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యేలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి ఎమ్మెల్యేల చిట్టా తన వద్ద వుందని, పద్దతి మార్చుకోకపోతే తోక కత్తిరిస్తానని హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 11 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలే వున్నారు. వీరిలో కొంత మందిపై ఇప్పటికే అవినీతి ఆరోపణలున్నాయి. దళితబంధు పథకంలోనూ అవినీతికి పాల్పడుతున్న ఎమ్మెల్యేలు లేకపోలేదు. ఈ క్రమంలో సీఎం హెచ్చరికలు జారీ చేయడంతో జిల్లాలో ఈ హెచ్చరికలు చర్చనీయాంశంగా మారాయి. పలువురు ఎమ్మెల్యేలు దళిత బంధులో అవినీతికి పాల్పడ్డారని, మార్చుకోవాలని సైతం హెచ్చరించడం గమనార్హం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురు ఎమ్మెల్యేలపై దళితబంధు పథకంలో డబ్బులు తీసుకుంటున్న వ్యవహారంపై ఆరోపణలున్నాయి. దీంతో ఆయా నియోజకవర్గాల్లో సీఎం వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు జారీ చేయడంతో ఆయా నియోజకవర్గాల్లో సీఎం వ్యాఖ్యలపై ఆసక్తికరమైన చర్చ ప్రారంభమైంది. విభేధాలు పక్కనపెట్టి అందరినీ కలుపుకుపోవాలని పేర్కొన్నారు. పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు విభేధాలతో పలువురు సీనియర్ నేతలను పక్కనపెడుతున్న దుస్థితి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో వుంది. ఆత్మీయ సమ్మేళనాలలో విభేధాలు పలు నియోజకవర్గాల్లో బహిర్గతమైన విషయం విదితమే. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో దళితబంధు పథకంలో అవినీతి జరిగిందన్న ఆరోపణలున్నాయి. ఈ నియోజకవర్గంతోపాటు డోర్నకల్, మహబూబాబాద్, భూపాలపల్లి నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణుల్లో విభేధాలు తారాస్థాయిలో వున్నాయి.

దళితబంధులో అవినీతి..

దళితబంధు పథకంలో అవినీతి జరుగుతుందని సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను బట్టి నిర్ధారణయ్యింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు నియోజకవర్గాల్లో ముఖ్యంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఆరోపణలు అధికంగా వచ్చాయి. దళితబంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తన వద్ద వుందని సీఎం వ్యాఖ్యానించడం ఆసక్తికరంగా మారింది. రూ.3 లక్షల మేరకు డబ్బులు తీసుకుంటున్నట్లు తన వద్ద సమాచారం వుందని సీఎం చెప్పడం గమనార్హం.

'ఆత్మీయం'లో విభేధాలు..

బిఆర్ఎస్ ఆత్మీయ సభల్లో పలు నియోజకవర్గాల్లో నేతల మధ్య వున్న విభేధాలు బహిర్గతమయ్యాయి. మహబూబాబాద్ జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గంలో రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, సీనియర్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్‌ల మధ్య తీవ్ర విభేధాలున్నాయి. ఆత్మీయ సభలోనే ఎమ్మెల్యే రెడ్యానాయక్ మంత్రి పేరును నేరుగా ప్రస్తావించకుండా, తనను గత ఎన్నికల్లోనే ఓడించాలని చూశారని, వచ్చే ఎన్నికల్లోనూ ఓడించే ప్రయత్నం చేస్తారని అప్రమత్తంగా వుండాలని పార్టీ శ్రేణులను హెచ్చరించడం గమనార్హం. అంతేకాకుండా ఎమ్మెల్యే రెడ్యానాయక్ కుమార్తె, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపి కవిత సైతం మంత్రిపై పరోక్షంగా విమర్శలు సంధించారు. ఈ క్రమంలో మంత్రి, ఎమ్మెల్యేల మధ్య వున్న విభేధాలు మరోమారు చర్చనీయాంశంగా మారాయి. ఇదిలావుంటే స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఆత్మీయ సభలకు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య నన్ను ఆహ్వానించలేదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆరోపించారు. ఆత్మీయ సభల్లో అందరినీ కలుపుకోవాల్సి వుండగా, ఇందుకు భిన్నంగా ఎమ్మెల్యే చేస్తున్నారని, ఈ విషయాలన్నీ సీఎం దృష్టిలో వున్నాయని వ్యాఖ్యానించడం పార్టీలో వున్న విభేధాలను మరోమారు బహిర్గతం చేశాయి. ఈ నియోజకవర్గంలో పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయింది. భూపాలపల్లి నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిల మధ్య విభేధాలున్నాయి. సీఎం అవకాశమిస్తే మళ్లీ భూపాలపల్లి నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి 'సిరికొండ' సిద్ధంగా వున్నారు. అందుకనుగుణంగా తన అనుచరులను సమాయత్తం చేస్తున్నారు. ఈ క్రమంలో అలాంటి అవకాశమే ఇవ్వకుండా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, భూపాలపల్లి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జడ్పీ ఛైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, వారి కుమారుడు సైతం భూపాలపల్లిలోనే మకాం వేసి పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో నిర్వహిస్తూ, నిత్యం ప్రజల్లో వుంటున్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎంపి మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ల మధ్య తీవ్ర విభేధాలున్నాయి. వచ్చే ఎన్నికల్లో ఈ స్థానం నుండి పోటీ చేయాలని ఎంపి కవిత తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. దీంతో వీరిద్దరి మధ్య పార్టీ రెండుగా చీలిపోయి వుంది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్యల మధ్య విభేధాలున్నాయి. ఇక్కడ ఎమ్మెల్యే నరేందర్ ఒంటరిపోరాటం చేస్తున్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు పోటీ లేదని అనుకుంటున్నా, పలువురు కీలక నేతలు చాప కింద నీరులా వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ దక్కించుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. జనగామ నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తుంది. బిఆర్ఎస్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగించిన సీఎం కేసీఆర్ సైతం ఈ విషయాలన్నింటినీ దృష్టిలో వుంచుకునే వ్యాఖ్యలు చేసినట్టు కనిపిస్తుంది.

మేడే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి



సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు

నవతెలంగాణ - ములుగు

మేడే వారోత్సవాలు గ్రామ గ్రామాన పండుగలా ఘనంగా నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం స్థానిక శ్రీ శ్రీనివాస కల్యాణ మండపం లో జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బి మధు హాజరై మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాట స్ఫూర్తి దినం మే డేను వారం రోజులపాటు జిల్లాలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గత 136వ మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను నీరుగార్చడానికి, కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం తొలగించి 4 లేబర్ కోడ్‌ల ద్వారా బహుళజాతి సంస్థలకు లాభాలను చేకూర్చే విధంగా పూనుకున్నదని అన్నారు. నాటి మేడే స్ఫూర్తి ద్వారా పనిగంటల తగ్గింపుతో పాటు అనేక కార్మిక చట్టాలు కార్మిక పోరాటాల ద్వారా రూపొందించారన్నారు. కార్మికుల రక్తతర్పణాలు, త్యాగాలు, కేసులు, నిర్బంధాలు, జైలుజీవితం ద్వారా కార్మిక చట్టాలను సాధించుకున్నామన్నారు. నాడు దేశభక్తియుత పోరాటంలో పాల్గొనని బిజెపి ప్రభుత్వం దేశభక్తి పేరు చెప్పుకొని అంతర్జాతీయ బహుళజాతి సంస్థలకు కార్మిక వర్గ హక్కులను అప్పనంగా అప్పజెప్పేందుకు పనిగంటలను తొలగించిందని, కార్మిక చట్టాలను తొలగించి యజమాన్యాలకు అడుగులకు మడుగులొత్తే విధంగా కుట్ర పన్నుతోందన్నారు. మే 1 నుండి 7 వరకు వారోత్సవాల ద్వారా కార్మికుల్లో ప్రత్యామ్నాయ శ్రమ సంస్కృతిని పెంచే విధంగా కార్యక్రమాలు రూపొందించుకోవాలని తెలిపారు. మేడే దినం సెలవు దినము కాదని వినోద దినము కాదని, అవార్డులు, రివార్డుల కోసం మేడే జరుపకుండా చికాగో అమర వీరుల ఫోటోస్ పట్టుకొని ర్యాలీ,సభలు నిర్వహించాలన్నారు. పాలకులు కార్మికులను అడుక్కునే విధంగా తప్పుదోవ పట్టించే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ,జిల్లా ఉపాధ్యక్షులు కట్ల నర్సింహా చారీ, ఆర్ నీలాదేవి, బలోజు రమేష్, మాడె రవి, పోషాలు, సరిత, కాళిక,విష్ణు,రంజిత్ కుమార్, రాజు, శ్రీను క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మేడే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి : సీపీఐ(ఎం)

వెంకటాపురం : మేడే ఉత్సవాలను ఘనంగా నిర్మాహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో పర్షిక రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడుతూ.. మేడే ఉత్సవాలు వారం రోజులపాటు నిర్వహించాలని అన్నారు .ప్రతి గ్రామంలో మే డే సందర్భంగా ఎర్రజెండా ఎగరవేయాలని చెప్పారు. మండలంలో గిరిజనుల కోసం పేద ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసేది సిపిఐ(ఎం) అని అన్నారు. పార్టీ అభివద్ధికి ప్రతి ఒక్క కార్యకర్త కషి చేయాలని పేర్కొన్నారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు నిర్వహించాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు పాటుపడాలని కార్యకర్తలకు సూచించారు. మే డే ఉత్సవాల్లో ప్రతి కార్మికుడు పాల్గొనాలని కోరారు. పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను ,జిల్లా నాయకులు వంక రాములు, గ్యానం వాసు, మండల నాయకులు తోట నాగేశ్వరావు ,గుండమల్ల ప్రసాదు ,ఇర్పా శీను గంగినబోయిన కష్ణ పాల్గొన్నారు.



మే డే జయప్రదం చేయాలి : ఎండీ అమ్జద్ పాషా

ములుగు : మే డేను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అమ్జద్ పాషా పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో పార్టీ ములుగు మండల జనరల్ బాడీ సమావేశం మండల కమిటీ సభ్యుడు బోడ రమేష్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. అమ్జద్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మేడేను ములుగు మండలంలోని కార్మికులు, కర్షకులు వ్యవసాయ కార్మికులు ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రజా వ్యతిరేక పాలసీలపైన ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి గాఫూర్ పాషా, కొయ్యడ లక్ష్మి, బుక్యా పరంసింగ్, ఈసం మహేందర్, మద్రి స్వామి, ఎండి సద్దాం హుస్సేన్, రమేష్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల్లో వేగం పెంచి ప్రారంభానికి సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జులై నుంచి జిల్లాలో వైద్య కళాశాల తరగతులు ప్రారంభించేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న వైద్య కళాశాల పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులలో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కళాశాలలో మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించే నేపథ్యంలో నిర్మాణ పనులలో వేగం పెంచి మెడికల్ మొదటి సంవత్సర విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటీవల ఇండియన్ మెడికల్ బోర్డు న్యూఢిల్లీ వారు 100 ఎంబీబీఎస్ సీట్లతో మెడికల్ కళాశాలకు అనుమతి మంజూరు చేయడం జరిగిందన్నారు. జులై నుండి మొదటి సంవత్సర తరగతులు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కళాశాలలో తరగతులు ప్రారంభించే నేపథ్యంలో నాణ్యతలో రాజీ లేకుండా నిర్ణీ గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి నిర్మాణ ప్లాన్ వివరాలు, లేబర్, నిర్మాణ మెటీరియల్ వంటి పలు వివరాలు అడిగి తెలుకుని పనుల్లో నాణ్యతలను పరిశీలించారు. ఆయన వెంట డీఎంహెచ్ఓ శ్రీరామ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతి, టిఎస్ఎంఎస్ఐడిసీ డీఈ నాగిరెడ్డి, డాక్టర్ నాగార్జునరెడ్డి, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

వీవోఏల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

నవతెలంగాణ-భూపాలపల్లి



ఐకేపి వీవోఏల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడి, వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు వివోఏలు చేస్తున్న దీక్షకు సంపూర్ణ సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వీవోఏ లకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, పని భారం విపరీతంగా పెంచిందని,ఆన్లైన్లో రిపోర్టులు, ఆఫ్ లైన్ మీటింగ్, ప్రభుత్వ సర్వేలు, అనేక పనులు చేస్తూ ప్రజలకు బ్యాంకులకు మధ్య వారధిగా ఉంటూ కోట్ల రూపాయలు ప్రజలకు బ్యాంకుల నుంచి ఇప్పిస్తూ తిరిగి రికవరీ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం గుర్తించపోవడం దారుణమన్నారు. ఐకెపి వివోఏలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థకు గుర్తింపు వచ్చేలా ముందంజలో ఉంచింది వీవోఏలే అని అన్నారు. వివోఏలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని వివోఏలను సెర్ప్ ఉద్యోగుల గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు అంబాల శ్రీనివాస్, ఉడుత మహేందర్, నగునూరి రజినీకాంత్, రామేశ్వర్ రావు, తోట రంజిత్, పథ్వీ, చరణ్, తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం

నవతెలంగాణ-గోవిందరావుపేట

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూక్యాసారయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా సారయ్య హాజరై మాట్లాడారు. వన్ నోటిఫికేషన్ వన్ రెగ్యులరైజేషన్ నినాదంతో నిరవధిక సమ్మెను మొదలుపెట్టినట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాల పని పీరియడ్ కూడా సర్వీస్ లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేషనల్ పంచాయతీ అవార్డులు రావడంలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర అన్న విషయాన్ని విస్మరించొద్దన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచి వెంటనే సమస్యలను పరిష్కరించి తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను మరింత ఉదతం చేస్తామని హెచ్చరించారు. సంఘం మండల అధ్యక్షులు పోలేపల్లి అశోక్, ఉపాధ్యక్షులు సీహెచ్ భారతి, కార్యదర్సులు ఎం స్వాతి, ఏ రోజా, ఎం రజిత, బి లలిత, జి శ్రీ తేజ, ఎం ఆమని, ఎండి సాజియా, ఎండి ఉస్మాన్, కే క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజ్ చేయాలని మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఆందోళన చేపట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 2018లో నోటిఫికేషన్ ఇచ్చి, దానికి కనీస అర్హత డిగ్రీ ఉండాలని సివిల్స్ సర్వీసెస్ స్థాయిలో నెగిటివ్ మార్కింగ్ తో పరీక్ష నిర్వహించారన్నారు. ప్రొహిబిషన్ పీరియడ్ నాలుగు సంవత్సరాలకు పెంచగా ప్రొహిబిషన్ పీరియడ్ కూడా ఈ ఏడాది ఏప్రిల్ 11న ముగిసిందన్నారు. అయినా కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రొబిషన్ కాలం పూర్తయినట్టు గాని మా ఉద్యోగాలు రెగ్యులరైజేషన్ చేస్తామన్నట్టుగాని ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. **మహదేవపూర్ :** మండల పరిషత్ కార్యాలయం ముందు మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం శాంతియుత నిరవదిక సమ్మె చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ బల్ల సజన్, జిల్లా ఎక్సిక్యూటివ్ మెంబర్ బిళ్ళ దామోదర్ రెడ్డి, దారకొండ రాజు, ఒంటేరు సతీష్, బండ్ల రమేష్,దమెరకుంట గాయత్రి, పానుగంటి స్వాతి , చల్లూరి ఇందిరా పాలుగొన్నరు

చిట్యాల : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల పంచాయత్ కార్యదర్శులు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వినోద్ రెడ్డి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయంలో సమ్మె నిర్వహించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సునంద, విష్ణు, మహేష్, శివ, పవన్, స్వప్న, అనిత, కష్ణకాంత్, మానస, సాదిక్, ఇలియాస్, సౌజన్య, నాగేంద్రబాబు, సరిత, రమ్య, రవీందర్,ఉదయశ్రీ, రాజేష్,దేవేందర్ పాల్గొన్నారు.



వాజేడు: గ్రామ పంచాయతీ జూనియర్ అవుట్ సోర్సింగ్ కార్యదర్శుల క్రమభద్దికరణ కొరకు వాజేడు మండల పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ముందు టెంటు వేసి నిరవధిక సమ్మె ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు ఉయిక రమేష్ మాట్లాడుతూ 4 సంత్సరాల కాలం ప్రొబేషన్ పూర్తి చేసుకున్న జూనియర్,అవుట్ సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్దికరణ చెయ్యాలన్నారు. గ్రామ పంచాయతీల మండల కార్యదర్శి బోట సురేష్,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ మేనేజరా.. మజాకా ?


రూ.10 లక్షలతో ఉడాయింపు...

నవతెలంగాణ-గోవిందరావుపేట



సుమారు రూ.10లక్షలతో పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న మేనేజర్ ఉడయించిన ఉధంతం శుక్రవారం మండలంలోని పస్రాలో వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై పెట్రోల్ బంక్ కాంట్రాక్టర్ రాజిరెడ్డితో మాట్లాడగా వాస్తవమేనని వివరాలు వెల్లడించారు. పస్రా గ్రామా నికి చెందిన దండిగల మమత అనే యువతి కొన్ని సంవత్స రాలుగా స్థానిక పెట్రోల్ బంకులో పనిచేస్తున్నది. మొదట పెట్రోలు పోసే కార్మికురాలిగా జాయిన్ అయి మేనేజర్ స్థాయికి ఎదిగింది. హనుమకొండలో నివసించే బంక్ యా జమాన్యానికి మమత మధ్య కొంతకాలంగా లావాదేవీలు సవ్యంగానే నడిచాయి. రెండు రోజుల క్రితం విక్రయించిన పెట్రోల్, డీజిల్ అమ్మకాలలో లక్ష రూపాయల నగదు తక్కువగా ఖాతాలు జమ చేయడంతో అనుమానం వచ్చిన యాజమాన్య బందం తనిఖీ చేపట్టింది. పెట్రోలు డీజిల్ నిలువలను అధికంగా చూపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న పెట్రోల్ డీజిల్ నిల్వల ప్రకారం లెక్క చేయక సుమారు పది లక్షల పైచిలుకు తేడా వచ్చింది. ఈ విషయమై అడిగేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేకపోవడంతో స్థానిక పోలిస్ స్టేషన్‌లో యాజమాన్యం ఫిర్యాదు చేసింది. పెట్రోల్ బంక్ డబ్బులే కాకుండా గ్రామంలో పలువురు వ్యక్తుల నుండి రోజుకు పది రూపాయల వడ్డీ చొప్పున కొంతకాలం చెల్లిస్తూ నమ్మకం కుదిరాక వారి నుండి రూ.20 లక్షల దాకా తీసుకొని పారిపోయినట్లు గ్రామస్తులు తెలుపు తున్నారు. సదరు మమతకు లక్షల్లో డబ్బులు ఇచ్చినవారు 2 లక్షలు ఇచ్చారని, 3 లక్షలు ఈ విధంగా కొంతమంది బహిరంగంగా, మరికొంతమంది అంతర్గతంగాను తెలుపుతున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. కాగా మమత ముందుకు వస్తేనే వాస్తవమేంటనే విషయం తేటతెల్లమవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





సంక్షిప్త వార్తలు............



మేడిగడ్డ బ్యారేజ్ వద్ద పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో వరుసగా మావోయిస్టులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడడంతో మహదేవపూర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. శుక్రవారం మేడిగడ్డ బ్యారేజ్ వద్ద తనిఖీలు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. అలాగే ఎస్ఐ రాజ్ కుమార్, పలిమెల ఎస్సై భవాని సేన గోదావరి సరిహద్దు ప్రాంతం నీలంపల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.



అంగన్‌వాడీల్లో గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం దామరకుంట గ్రామపంచాయతీ పరిధి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఐసీడీఎస్ సిడిపిఓ రాధిక, అంగన్‌వాడీ సూపర్వైజర్ వీణ సూచనల మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్‌వాడీ టీచర్లు తెలిపారు. ఐదు సంవత్సరాలు పైబడిన చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించేందుకు ప్రభుత్వం గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తుందన్నారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. పాలు, గుడ్లు, పౌష్టికాహారం అన్ని విధాలుగా అందిస్తామని అన్నారు. వి సుజాత, ఆర్ వసుమతి, బి జయలక్ష్మి, టి త్రివేణి, ఏ కౌసల్య,, అంగన్వాడి విద్యార్థుల తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ దొబ్బెట అనిల్ కట్కూరి పద్మ నరేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లలో ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే, అన్నప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల ప్రగతికి సంబంధించిన నివేదికలను పిల్లల తల్లిదండ్రులకు అందించారు. పిల్లలకు రకరకాల అలంకరణ చేసి బహుమతులను అందజేశారు. ఎంపీటీసీలు దబ్బెట అనిల్ , కట్కూరి పద్మ నరేందర్ పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు అందించే సూచనలు సలహాలు మహిళలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అంగన్వాడీ టీచర్లు సంధ్యారాణి, సుజాత, అరుణ, జ్యోతి, భాగ్యలక్ష్మి, భగ్యమ్మ అయాలు, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : మండలంలోని రాంనగర్ అంగన్వాడి సెంటర్లో శుక్రవారం ఈసిసిఈ డేను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ సుగుణ మాట్లాడుతూ.. ఈ విధానం వల్ల విద్యతోపాటు పిల్లలను శారీరక ఎదుగుదల, అభివృద్ధికి తోడ్ప డుతుందన్నారు. పిల్లల ప్రోగ్రెసివ్ తదితర విషయాలను పిల్లలతోనూ వారి తల్లిదండ్రులతోనూ చర్చించారు. పిల్లలు, వారి తల్లిదండ్రులు పలువురు బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.



బ్యాంక్ లావాదేవీలపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం రాపల్లి కోట గ్రామంలో సూరారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యాంకు లావాదేవీలు, ఇన్సూరెన్స్ అటల్ పెన్షన్, బంగారు ఆభరణాలపై రుణాలు, బ్యాంకు రుణాలకు సంబంధించిన లావాదేవీలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌కుమార్, క్యాషియర్లు వంశీ, హరీష్, బ్యాంక్ సిబ్బంది సత్యం, సడవలి పాల్గొన్నారు.

సంపద వనాలు కార్యక్రమంపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లతో సంపద వనాలు కార్యక్రమంపై శుక్రవారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో రవీంద్రనాథ్, ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌లతో కలిసి సంపద వనాలు కార్యక్రమం కింద రాబోయే హరితహారంలో మొక్కలు నాటేందుకు ఇరిగేషన్ ల్యాండ్స్‌లో అనువైన స్థలాలు గుర్తించేందుకు, లక్ష్మీ బ్యారేజ్ మేడిగడ్డ ప్రాంతంలో జాయింట్ తనిఖీలు చేపట్టారు. ఉపాధి హామీ ఏపీఓ రమేష్, ఇరిగేషన్ ఏఈలు శ్రీనివాస్, సాయి చరణ్, భరత్, వాలి, టెక్నికల్ అసిస్టెంట్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



నూతన తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలానికి నూతన తహసీల్దార్‌గా విచ్చేసిన శ్రీనివాస్‌ను శుక్రవారం బీఆర్ఎస్ మహాముత్తారం మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పీఏసిఎస్, చైర్మన్ సోమ శాంత కుమార్, మండల యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, మాజీ ఎంపీపీ రత్నం కిష్టయ్య, పిఏసిఎస్ డైరెక్టర్లు, కంపే రాజయ్య, లింగమల్ల చిన్న రాజయ్య, వేల్పుల సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు పాసులు అందజేత

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం పెద్దగొల్లగూడెం గ్రామ పంచాయతీ లో శుక్రవారం వికలాంగులకు బస్ పాసులు సర్పంచ్ జెజ్జరీ మేనక ఆధ్వర్యంలో ఆర్టిసి వరంగల్ -2 డిపో మేనేజర్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జ్యోష్ణ అందజేశారు. సదరం సర్టిఫికెట్ ఉన్న 14 మంది వికలాంగులకు ఆర్టీసీ బస్సు పాసులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది శంకర్ తిరుపతి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంను మే ఒకటో తేదీ(సోమవారం)న మహాదేవపూర్ మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రజల సౌకర్యార్థం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా శుక్రవారం ప్రకటనలో తెలిపారు. వివిధ సమస్యలపై సుదూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు గమనించి, కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీని శిక్షించాలి

- ప్రజా సంఘాల నాయకులు

నవతెలంగాణ- ములుగు

అంతర్జాతీయస్థాయిలో దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చే క్రీడాకారులు భవిష్యత్తులో దేశం తరపున రెజ్లింగ్‌లో పాల్గొనేందుకు శిక్షణ తీసుకుంటున్న మహిళా రెజ్లర్‌లపై డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భుషణ్ శరణ్ సింగ్, మరికొంతమంది కోచ్‌లు లైంగికంగా వేదింపులకు పాల్పడిన ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారిని విధులనుండి తొలగించి శిక్షించాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిరసన వ్యక్తం చేసి అనంతరం అడిషనల్ కలెక్టర్ వైవి గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. లైంగిక వేధింపులకు పాల్ప డుతు



న్న వారిపై ఫిర్యాదు చేసి మూడు నెలలు గడుస్తున్నా ఢిల్లీ పోలీసులు ఎలాంటి కేసులు నమోదు చేయక పోవడం న్యాయ విచారణ కొనసాగించకపోవడం దారుణమని అన్నారు. ఇలాంటి వారికి అండగా నిలబడాల్సిన ఒక మహిళ క్రీడాకారిణి అయ్యుండి రోడ్ల మీదకి రావద్దని మాట్లాడుతున్న పిటి ఉష కూడా క్రీడాకారులకు బాధితులకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రస్తుత క్రీడాకారులను రెజ్లలర్లను వేధిస్తూ లొంగదీసుకునేందుకు వేధించడాన్ని నేరంగా పరిగణించాలన్నారు. భవిష్యత్తులో అమ్మాయిలు, మహిళలు క్రిడల్లోకి రావాలంటేనే భయపడేలా అధికారులు తీరు ఉందన్నారు. బిజెపి ఎంపీ బ్రిజ్ భుషణ్ శరణ్ సింగ్ పై, మరి కొంతమంది కోచ్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలన అన్నారు. ప్రజాసంఘాల తరుపున ఢిల్లీలో మహిళా రెజర్లు సాగిస్తున్న ఆందోళనకు ఆయా కమిటీల తరపున మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, జెవివి జిల్లా కార్యదర్శి కలువల రవిందర్, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి యండి గఫూర్ పాషా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి నాయకులు సునిల్, రాజేందర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

'సేఫ్టీపై అవగాహన పెంపొందించుకోవాలి'

నవతెలంగాణ-గణపురం



సింగరేణి కార్మికులు సేఫ్టీపై అవగాహన పెంపొందించుకోవాలని సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ మందమర్రి ట్రేడింగ్ ఇన్స్టిట్యూట్ మేనేజర్ జీవిఎన్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం కేటీకే ఓసీ త్రీ ప్రాజెక్టు క్యాంప్‌లో సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది. ముఖ్యఅతిథిగా విజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. కార్మికులు పనిచేసే స్థలాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఆపరేటర్స్ అప్రమత్తతతో ఉండి ప్రమాదాలు జరగ కుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కూడా బొగ్గు ఉత్పత్తి ప్రారంభించిందని, అంచలంచలుగా ఎదుగుతూ అనుకున్న లక్ష్యాలను సాధించడం లో ముందంజలో ఉందని పేర్కొన్నారు. రక్షణ విషయంలో కూడా అలసత్యం లేకుండా అందరూ పని స్థలంలో కాకుండా ఇంటి వద్ద కూడా తగు రక్షణతో హెల్మెట్ వాడుతూ ప్రయాణించాలని సూచించారు.రాబోవు కాలంలో రక్షణతో కూడిన ఉత్పత్తిని తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలను ముందే గ్రహించి వాటిని జరగకుండా నివారించడంలో సూపర్వైజర్స్ పాత్ర ఎంతో ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ రాజశేఖర్. ప్రాజెక్ట్ ఇంజనీర్ విశ్వనాధ్. ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్. శ్రీనివాస్. వెంకటేశ్వర్లు. మల్లికార్జున్. శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- డీఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈనెల 30న హైదరాబాద్ లోని సరూర్‌నగర్‌లో జరిగే దళిత శక్తి ప్రోగ్రాం(డీఎస్‌పీ) భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని డీఎస్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్ కోరారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్, నాగారం గ్రామాలలో భారీ బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. తెలంగాణ గడ్డమీద మూడు కోట్ల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్య స్థాపనకు డాక్టర్ విశారదన్ మహరాజ్ 30 మంది బృంద సభ్యులతో చేస్తున్న పదివేల కిలోమీటర్ల స్వరాజ పాదయాత్ర 412 రోజులు పూర్తిచేసుకుంటు హైదరాబాద్ మహానగరంలో పాదయాత్ర జరుగుతుందన్నారు. ఏప్రిల్ 30న హైదరాబాదులోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం ఓపెన్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటుతో పాదయాత్ర ముగుస్తుందన్నారు. 90 శాతం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజలకు వారి కన్నీటి, కష్టాలకు ఆ వేదికపై శాశ్వత పరిష్కారం విశారదన్ మహరాజ్ ప్రకటించబోతున్నారన్నారు. జిల్లా నుండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ గ్రామ అధ్యక్షుడు గుండ్ల ఓంకార్ డీఎస్పీ నాయకులు రాజకుమార్, రంజిత్, సంపత్, మోహన్, బాబు, అశోక్, ప్రశాంత్, సతీష్ , సదయ్య, చెరుకు ఐలయ్య గౌడ్, నాగారం నాయకులు జగదీష్, అంజి, బాపురావు, దుర్గయ్య లక్ష్మణ్, శ్రీమన్, రాజేందర్, సునిల్, అనిల్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క- సారలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలి

- సామాజిక న్యాయవేదిక జిల్లా మహిళా అధ్యక్షురాలు మడె పూర్ణిమ

నవతెలంగాణ-తాడ్వాయి



ఏజెన్సీలో ఆదివాసి మహిళలు సమ్మక్క సారలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగా లని సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు మడె పూర్ణిమ అన్నారు. శుక్రవారం మండలంలోని బంధాల ఏజెన్సీలో నర్సాపురం, అల్లిగూడెం, బొల్లెపల్లి, బంధాల గ్రామాలలో విస్తతంగా పర్యటించారు. ఏజెన్సీలో మహిళల జీవన విధానం, వారి విద్య వైద్య తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై పూర్ణిమ మాట్లాడారు. ములుగు జిల్లా ఏజెన్సీలో అత్యధిక జనాభా ఆది వాసీలు ఉన్నప్పటికీ సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధికి నోచకోక పోవడం బాధాకరం అన్నారు. ఏజెన్సీ మారుమూల దట్టమైన అడవి గ్రామాల్లో కొండ కోనల్లో నివసి స్తూ విద్య వైద్య రంగాలకు దూరంగా ఉంటూ అభివృద్ధి ఫలాలు నోచుకోకపోతున్నారన్నారు. రాజకీయ నాయకులు ఆదివాసీలనుబ ఓటు బ్యాంకు గా గుర్తిస్తున్నారని, ఆదివాసి చట్టాలు నామమాత్రంగానే పనిచేస్తున్నాయని అన్నారు. ఇప్పటివరకు గెలిచిన గిరిజన ఎమ్మెల్యేలు కూడా చేసింది ఏమీ లేదని అన్నారు. లింగాల బంధాల ఏజెన్సీ గ్రామాలు ఇంకా ఎర్ర బస్సులు చూడటానికి నోచుకోలేదన్నారు. బస్సు ఎక్కాలంటే 50 కిలోమీటర్లు దూరం వెళ్తేనే బస్సు సౌకర్యం పొందుతారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటును అమ్ముకోకుండా ప్రత్యేక శ్రద్ధతో ఆదివాసి ఏజెన్సీ అభివృద్ధి చేసే వ్యక్తులను ఎన్నుకోవాలని తెలిపారు. నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బంధాల, బొల్లేపల్లి, నర్సాపురం, అల్లిగూడెం ఆదివాసి గ్రామాల మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'జెన్కో సీఎస్ఆర్ నిధులు తాడిచెర్లకే కేటాయించాలి'

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో టీఎస్ జెన్కో సంస్థ ఆధ్వర్యంలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన నేపథ్యంలో సిఎస్ఆర్ నిధుల కింద తాడిచెర్ల గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మంజూరు చేసిన రూ.కోటిని తాడిచెర్ల అభివద్ధికి మాత్రమే కేటాయించాలని తాడిచెర్ల భూనిర్వాసితుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ తాండ్ర మల్లేష్ డిమాండ్ చేశారు. తాడిచెర్ల ప్రజలు బంగారు పంటలు పండే భూములు, ఇండ్లు ధారాదత్తం చేశారని, సిఎస్ఆర్‌లో వచ్చిన ప్రతి రూపాయి తాడిచెర్లలో రోడ్లు,డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. ఇప్పటికే గ్రామంలో ఆర్వో ప్లాంట్, బస్టాండ్ కోసం నిదువు కేటాయించినందుకు సంతోషమన్నారు. కానీ, మంజూరైన నిధులు పూర్తిస్థాయిలో ఇక్కడే కేటాయించాలన్నారు. ఇక్కడ పూర్తియ్యాక ప్రక్కనున్న మల్లారం, చిన్నతూండ్ల,పెద్దతూండ్ల గ్రామాలకు కేటాయించాలని, పక్క మండలానికి కేటాయించడం సరికాదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.



సందర్శకులపై దాడి ఘటనలో
11మందిపై కేసు నమోదు : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ- ములుగు

అసాంఘిక చర్యలకు పాల్పడితే ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం హెచ్చరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కు చెందిన కొన్ని కుటుంబాలు(సుమారుగా 30 మంది) మేడారంలోని సమ్మక్క సారలమ్మ వనదేవతలకు మొక్కులు చెల్లించుకొని గోవిందరాజుల సత్రం ప్రాంగణంలో భోజనాలు చేసే సమయంలో కొందరు యువకులు తాగిన మత్తులో దాడి చేసిన ఘటనలో 11 మంది యువకులపై కేసు నమోదు చేసినట్టు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. శుక్రవారం సంబంధిత వివరాలు ఆయన వెల్లడించారు. సదరు యువకులు డీజే పెట్టి, తాగుతూ కేకలు వేస్తూ డాన్స్ చేస్తుండగా సౌండ్ తగ్గించమని అడగగా ఘర్షణకు దిగి వీరంగం సష్టించారు. ఇనుప రాడ్లు కర్రలతో బెదిరించి బీరు సీసాతో దాడి చేయగా భయభ్రాంతులకు గురి అయిన కుటుంబాలు మహిళలు చిన్నపిల్లలతో సహా అర్ధరాత్రి సమయంలో సమీపంలో గల వ్యవసాయ పొలాలలోకి ప్రాణ భయంతో పరుగులు తీశారు. అయినా ఊరుకోని ఆకతాయిలు బాధితుల ట్రాక్టర్, ట్రాక్టర్ బ్యాటరీ, సైలెన్సర్ ధ్వంసం చేశారు. గమనించిన సదరు కుటుంబాలలో ఒకరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కుదునూరు గ్రామానికి చెందిన కొక్కెర వంశీ డయల్ 100కు సమాచారం ఇచ్చాడు. వెంటనే స్థానిక తాడ్వాయి ఎస్సై శ్రవణ్‌కుమార్ హుటాహుటిన అర్ధరాత్రి మావోయిస్టు ప్రభావిత ప్రాంతం అయిన సంఘటనా స్థలానికి చేరుకొని యువకులను అదుపులోకి తీసుకుని శాంతి భద్రతలు పరిరక్షించారు. అనంతరం స్థానిక ప్రజల ద్వారా సమాచారాన్ని తెలుసుకొని 11మంది యువకులపై కేసు నమోదు చేసినట్టు ఎస్పీ తెలిపారు.



నూతన సభ్యత్వం కోసం వృత్తి నైపుణ్య పరీక్షలు

- జిల్లా మత్స్యశాఖ అధికారి పి శ్రీపతి

నవతెలంగాణ- ములుగు

స్పెషల్ డ్రైవ్-2లో భాగంగా శుక్రవారం మూడు మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలకు నూతన సభ్యత్వం కోసం వృత్తి నైపుణ్యత ప్రవేశ పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి పి శ్రీపతి తెలిపారు. శుక్రవారం జంగాలపల్లి 27 మందికి, రామనుజాపూర్ 35మందికి, నల్లగుంట 22 మందికి మొత్తం 84 మంది నూతన మత్స్యకారులు పాల్గొని అందరు కూడా ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ పరిశీలకులు ఆర్ అవినాష్, జిల్లా మత్స్యశాఖ అధికారి, భూపల్పల్లి, బుస్సా మల్లేశం, పూర్వపు జిల్లా పారిశ్రామిక సహకార సంఘం, వరంగల్, శ్రీ సర్దార్ సింగ్, జిల్లా సహకార అధికారి, ములుగు ఎఫ్ఎఫ్వో పాముల రమేష్, మత్స్యశాఖ సిబ్బంది భూక్యా కృష్ణ, అయా సంఘా ఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



పుట్ట మధును గెలిపించుకోవాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ -మహాముత్తారం

రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు కల్వచర్ల రాజు, పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల నాయకులు నిమ్మగూడెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు పుట్ట మధు అని అన్నారు. రాబోయే రోజుల్లో కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, మాజీ ఎంపీపీ రత్నం కిష్టయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ లింగమల్ల చిన్న రాజయ్య,నిమ్మగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు జాగిరి రాజేష్, మహిళ అధ్యక్షురాలు జరుపుల రమాబాయి, గ్రామ యూత్ అధ్యక్షులు రాజేందర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులన ఎంపీడీఓ పరిశీలన

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఎంపీడీవో శంకర్ నాయక్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ కూలీల దినసరి వేతనం రూ. 272 ఉందని దాని అనుగుణంగా ఉపాధి హామీ కూలీలు రోజు వారి వేతనం పొందేలా తగు సూచనలు చేస్తూ కొలతల ప్రకారం పనులు చేయాలని ఉపాధి కూలీలకు సూచించారు. గంగారం లోని ఉపాధి కూలీలు అతి తక్కువ రోజువారి వేతనం రూ. 91 పొందారు అని, కనీసం రూ.210 పైగా పడేలా కూలీలు పని చేయాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ ను, మెట్లను పిలిపించి కూలీల వేతనం సరైన విధంగా ఉండేలా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకన్న, కార్యదర్శి రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలను తీర్చి దిద్దాలి : కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు

స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ స్వచ్ఛ సర్వేక్షన్ లక్ష్యంగా గ్రామాలను తీర్చి దిద్దాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య అన్నారు. శుక్రవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఇలా త్రిపాఠితో కలిసి స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించ కలెక్టర్ మాట్లాడారు. గ్రామ జనాభా ఆధారంగా గ్రామపంచాయతీలో స్వచ్ఛ భారత్ సర్వేక్షన్ కార్యక్రమాలు నిర్వహించి జూన్ 30 వరకు నాణ్యమైన నివేదిక రూపొందించాలని ఆదేశించారు. మే 1 నుండి జూన్ 15 వరకు ప్రతి గ్రామ పంచాయతీలో ఎంపీడీవో ప్రత్యేక అధికారుల బృందం పర్యటించనున్నట్లు వివరించారు. నాణ్యమైన గ్రామపంచాయతీలను కనిష్ట స్థాయిలో వ్యర్థ పదార్థాలు ఉండేటట్లు, కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమంలో ముందు వరుసలో ఉన్న గ్రామాలు డాక్యుమెంటరీ రూపొందించుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీలో వ్యర్థ పదార్థాలను నిలువ ఉంచకుండా పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలన్నారు. స్వచ్ఛభారత్ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ గ్రామ పంచాయతీలకు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అవార్డులకు ఎంపిక చేస్తామరన్నారు. నీరు, వాయు కాలుష్య నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నాగపద్మజ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ మైమునిసా తదితరులు పాల్గొన్నారు.



పీఎంఈజీపీ ద్వారా యువత ఉపాధి పొందాలి

- జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జి శ్రీనివాస్

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పిఎంఈజీపి ద్వారా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జి శ్రీనివాస్ తెలిపారు. ములుగు జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటాపూర్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో పీఎంఈజీపీపై అవగాహన సదస్సు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రజిత అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా జి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ములుగు జిల్లా ఏర్పడిన తర్వాత మూడు సంవత్సరాలుగా అనేక రకాలుగా అభివద్ధి జరుగుతుందన్నారు. దానికి సంబంధించిన పలు చిన్న తరహా సేవా, పారిశ్రామిక కార్యకలాపాల ఏర్పాటుకు అనువుగా ఉందన్నారు. వీటిని పిఎంఈజిపి ద్వారా విస్తృతంగా ఏర్పరుచుకొని ప్రభుత్వం ద్వారా అందే రాయితీలు ఉపయోగించుకొని ఉపాధి పొందాలని అన్నారు. జిల్లా యంత్రాంగం వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు అందించడానికి పలు కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలో గృహ నిర్మాణ రంగం, టూరిజం, డిజిటల్ ఇండియా మోడల్ సిఎస్సి కేంద్రాలు , ఇతర సేవా రంగంలో యూనిట్ల ఏర్పాటుకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. పిఎంఈజిపి ద్వారా స్వయం ఉపాధి యూనిట్‌లు ఏర్పరుచుకోవాలని సూచించారు. మండలంలోని రామప్ప దేవాలయం అంతర్జాతీయంగా పేరు పొందడం వల్ల పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, దానికి సంబంధించి సేవ రంగంలో అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు. జెడ్పీటీసీ రుద్రమదేవి మాట్లాడుతూ ఈ అవకాశాలను మండల ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ టి రాజ్‌కుమార్, ఐటీడీఏ డీపీఎం సతీష్, ఎంపీడీఓ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, ఒత్సాహకులు, అధికారులు పాల్గొన్నారు.



ఉద్యోగులు సమయ పాలన పాటించాలి

- జెడ్పీ సీఈవో విజయలక్ష్మి

నవతెలంగాణ-గణపురం

ఉద్యోగులు సమయ పాలన పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని జెడ్పీ సీఈవో విజయలక్ష్మి హెచ్చరించారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసి ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమయ్యారు. ముందుగా గాంధీనగర్ గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు సమయ పాలన పాటించడం లేదన్నారు. ఇక నుండి సమయం పాలన పాటించాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా నర్సరీలో మొక్కలు బతికే విధంగా చూడాలన్నారు. సమయానికి నీళ్ల పట్టి నూరు శాతం మొక్కలు రక్షించాలన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల కూలీల సంఖ్య పెంచాలన్నారు. ప్రతివారం పేమెంట్లు అయ్యే విధంగా చూడాలన్నారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, ఇన్‌చార్జి ఏపీవో రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు శ్రావణ్‌కుమార్, నవ్య, రాజమణి, రామ్‌చందర్, తదితరులు పాల్గొన్నారు



అపరిచితులకు ఆశ్రయం ఇవ్వొద్దు

- తాడ్వాయి అటాచ్డ్ ఎస్సై శ్రావణ్ కుమార్

నవతెలంగాణ- తాడ్వాయి

అపరిచితులకు, సంఘ విద్రోహ శక్తులకు ఆశ్రయం ఇవ్వద్దని తాడ్వాయి అటాచ్డ్ ఎస్సై శ్రావణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కామారం (పిటి) గొత్తికోయగూడెం లో సివిల్, సీఆర్పిఎఫ్ పోలిస్ బలగాలతో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఉదయమే గొత్తికోయ గూడానికి చేరుకొని గుడిసెలలో సోదాలు నిర్వహించారు. ప్రతి వ్యక్తికి, మహిళలకు, యువతకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సంఘవిద్రోహ శక్తులకు, అపరిచితులకు ఆశ్రయం కల్పించవద్ద ని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. యువకులు వ్యసనాలకు లోను కాకుండా ఉన్నతంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గన్మెన్ అప్పుల రమేష్, సీఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

ప్రతిఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పర్వత గిరి సర్పంచ్ చింతపట్ల మాలతి తెలిపారు. మండల కేంద్రంలోని బుడగ జంగాల కాలనీలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం గురించి సర్పంచ్ చింతపట్ల మాలతి మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, ఇందుకోసం ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు జనార్ధ న్, ఎంపీటీసీలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర,పంచాయతీ కార్యదర్శి రఘు, ఆశా వర్కర్లు రమ, ప్రశాంతి ,శోభ గ్రామపంచాయతీ సిబ్బంది కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.





సెల్‌ఫోన్‌ను అప్పగించిన హనుమకొండ పోలీసులు



నవతెలంగాణ-హనుమకొండ

అజాగ్రత్తతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను నూతన టెక్నాలజీతో కనిపెట్టి హనుమకొండ పోలీసులు శుక్రవారం బాధితునికి తిరిగి అప్పగించారు. హనుమకొండకు చెందిన మహమ్మద్‌జాఫర్ రంజాన్ మాసంలో నమాజు చేసే సమయంలో బొక్కలగడ్డ మసీదు వద్ద తన సెల్ ఫోను పోగొట్టుకుని హనుమకొండ పోలీసులను ఆశ్రయించడంతో ఫిర్యాదు స్వీకరించిన పోలీసు ఆధునాతన టెక్నాలజీ సీఈఐఆర్ ద్వారా సెల్‌ఫోను గుర్తించి శుక్రవారం బాధితుడిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌జీ, కానిస్టేబుళ్లు మొబైల్ ఫోన్ ను తిరిగి అప్పగించారు.

అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ప్రాజెక్ట్ రామన్నపేట సెక్టార్ లోని గాంధీ వీధి లోని అంగన్వాడి సెంటర్‌ను శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 3 నుండి 6 ఏళ్లలోపు ప్రీ స్కూల్ పిల్లల తల్లులతో మాట్లాడి అంగన్వాడి సెంటర్ ద్వారా ఏమి తీసుకుంటున్నారని ప్రశ్నించగా, తాము బాలమతం ప్యాకెట్స్, ఎగ్స్ తీసుకుంటున్నామని వారు తెలిపారు. అనంతరం అంగన్వాడి టీచర్ తో మాట్లాడుతూ మీ సర్వేలో ఎంతమంది గర్భిణీలు, బాలింతలు, పిల్లలు ప్రీస్కూల్ పిల్లలు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. 19వ డివిజన్ లో మొత్తం ఎన్ని అంగన్వాడి సెంటర్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లో ఈరోజు ఖర్చు, నిల్వలు ఏవిధంగా వేస్తున్నారని, అనుబంధ రిజిస్టర్ ప్రకారం ఎంతమంది ఉన్నారని అడిగారు. ఏడబ్ల్యూటి, ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ ఓపెన్ చేసి అటెండెన్స్ ఎంటర్ చేశారా లేదా అని క్రాస్‌చెక్ చేసి, గ్రోత్‌లో వారి పేర్లు పరిశీలించారు. మెడికల్ కిట్ గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రోత్ మిషిన్ పనిచేస్తుందా లేదా అని చెక్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ డిడబ్ల్యుఓ శారద, సిడిపిఓ విశ్వజా, సూపర్వైజర్ ఛాయాదేవి, కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతు రాజ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-రాయపర్తి

దేశానికి వెన్నుముకైనా రైతుకు పంట పెట్టుబడికి ఆర్థిక సహకారం అందిస్తూ.. పండించిన వరి ధాన్యాన్నికి గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేస్తూ రైతు రాజ్యస్థాపనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి అన్నారు.శనివారం మండలంలోని ఊకల్, కొండాపురం, కొండూరు, కొలను పల్లి, కేశవపురం, కిష్టాపురం, జగన్నాధపల్లి గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా ఎంపీపీ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంబంధ వర్గాల అభివద్ధి అంతిమ మార్గంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తూ అమలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ప్రతి గిజను కొనుగోలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని హితబోధ చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ రంగుకుమార్, ఎంపీడీఓ కిషన్, ఎంపిఓ రాంమోహన్, ఏపీఓ కుమార్, పీఏసీఎస్ చైర్మన్లు రామచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహా నాయక్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ సురేందర్‌రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచులు హరినాధ్, కోదాటి దయాకర్‌రావు, కర్ర సరిత రవీందర్ రెడ్డి, ఎల్లమ్మ యాకయ్య, సంకినేని ఉప్పలమ్మ, గూడెల్లి శ్రీలత శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకటేశ్వర్లు, సిఓలు సోమిరెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

మే 3న మినీ జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు మే 3న వరంగల్ ములుగు రోడ్‌లోని ప్రభుత్వ ఐటిఐ క్యాంపస్‌లోని ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో మినీ జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. మూడు కంపెనీల్లో ఎస్ఎస్‌వి, నెక్స ఏజీఎం హనుమకొండ, అపోలో‌హైదరాబాద్‌లలో దాదాపు 100ఉద్యోగాల ఎంపికకు జాబ్ మేళ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ ఉద్యోగాలకు, ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, బీ-ఫార్మసీ అర్హతలు కలిగి ఉండాలని 18 నుండి 40 ఏళ్ల మధ్య వయసు గల నిరుద్యోగయువతీ, యువకులు అర్హులన్నారు. మూడునెలల శిక్షణలో రూ. 25 వేల నుంచి రూ.30వేలు వేతనం ఇవ్వబడును అని అన్నారు. అర్హత ఆసక్తి గల యువతీయువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మే3 న జరుగు మినీ జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు నెంబర్‌లో 9848895937 సంప్రదించగలరని తెలిపారు.

డీఎస్‌పీ ముగింపు సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-ఆత్మకూర్

10వేల కిలోమీటర్ల స్వరాజ పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని దళిత శక్తి ప్రోగ్రాం మండల అధ్యక్షుడు మైదం రవి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ చేస్తున్న స్వరాజ పాదయాత్ర ముగింపు సభ గోడ పత్రికను ఆత్మకూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనగారిన ప్రజలు 90 శాతంమంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉన్నారని, వారు సమాజంలో సామాజిక గౌరవం,ఆర్థిక రాజకీయ చైతన్యం లేకుండా జీవిస్తున్నారని అన్నారు.ఇలాంటి ప్రజలందరి కోసం డీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు పదివేల కిలోమీటర్ల పాదయాత్రను గత 2022 మార్చి నెల 15వ తేదీన నాగుల్ కర్నూలు జిల్లా కల్వకుర్తిలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ స్వరాజ పాదయాత్ర దాదాపు 412 రోజులపాటు 3000 గ్రామాలు 300 మండలాలు 33 జిల్లాలలో కొనసాగుతూ ఈనెల 30న హైదరాబాదులోని సరూర్ నగర్ లోని క్రీడా మైదానంలో కాన్సిరాం రణస్థలమైన ఈ ప్రాంతంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ గొప్ప ముగింపు వేడుకల్లో మండలంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ, ప్రజాస్వామ్య వాదులు, విద్యావంతులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు సిలువేరు రాజు, కోశాధికారి అశోక్, మామిడిపెల్లి రాజకుమార్,రామ్,చింటూ,అజయ్ పవన్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-సంగెం

గత సంవత్సరం జనవరి 2022లో కురిసిన అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు శుక్రవారం వంట నష్టపరిహారం చెక్కులను మండల వ్యవసాయ అధికారి చట్ల యాకయ్య ఆధ్వర్యంలో గవిచర్ల రైతువేదికలో రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ యాకయ్య మాట్లాడుతూ గవిచర్ల క్లస్టర్ పరిధిలో 64మంది రైతులు 28 హెక్టార్లలో పంట నష్టపోగా అందుకు రూ. 2,48,341ల విలువగల చెక్కులు, కాపులకనపర్తి క్లస్టర్‌లో 78 మంది రైతులు 22.12 హెక్టార్లలో పంట నష్టపోగా అందుకు రూ.2,07,093ల విలువగల చెక్కులు వచ్చాయని అన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో రైతులకు చెక్కులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి, జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ కో-ఆర్డినేటర్ కందగట్ల నరహరి, జిల్లా రైతు సమన్వయ కమిటీ కో-ఆర్డినేటర్ సాగర్ రెడ్డి, సర్పంచ్ దొనికెల రమా శ్రీనివాస్, ఎంపీటీసీలు గూడ సంపత్ రెడ్డి, సుతారి బాలకష్ణ, వివిధ గ్రామాల రైతు కో-ఆర్డినేటర్లు రామచంద్రారెడ్డి, దిలీప్ కుమార్, కరుణాకర్, ఏఈఓలు సాగర్, గీత, భారతి, నాయకులు భాస్కర్ రెడ్డి, గోవర్ధన్, రాజిరెడ్డి వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు మనువాదాన్ని మట్టుపెడదాం

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు



నవతెలంగాణ-మట్టెవాడ

మనువాద పాలకుల విధానాలతో అంబేద్కర్ ఆశయాలు సమాధి చేయబడడంతోపాటు దేశంలో మెజారిటీ ప్రజలను చదువు, సంపద, ఆస్తులు, ఆభరణాలకి, దూరం చేస్తున్న మనువాదం మానవాళి మనుగడకే పెను ప్రమాదమని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. వరంగల్ జిల్లా సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న పూలే, అంబేద్కర్ జన జాతర శంభునిపేట జీకే లక్ష్మి కన్వెన్షన్ హాల్ లో కెవిపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కళాకారుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి వక్తలు ప్రసంగాలు ఉత్తేజభరితంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల భక్తి కంటే అంబేద్కర్ భావజాలం విస్తరించడం నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. మానువాదాన్ని మట్టుపెడదాం భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, పూలే అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని అన్నారు. దేశంలో కుల వ్యవస్థకు కుల వివక్ష అంటరానితనం పుట్టుకకు ప్రధాన కారణమైనదనీ మనుధర్మశాస్త్రమని, మామూలు ప్రజలకు మనుధర్మ శాస్త్రం లోదాగి ఉన్న మర్మాన్ని విప్పిచెప్పాలని, మనుధర్మ శాస్త్రాన్ని మట్టుపెట్టాలని, ఆ రోజుల్లో ధైర్యంగా పోరాడిన మహానుభావుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని నొక్కి చెప్పారు. పూలే మన ధర్మంపై చేసిన పోరాటాలు మనకు ఎంతో స్ఫూర్తి అని, నేడు ఆధునిక భారతదేశంలో నేడు, మతోన్మాదులు, కార్పొరేట్ శక్తులు కలిసిపోయి, దేశసార్వ భౌమాధికారాలను, రాజ్యాంగ హక్కులను కాల రా స్తున్నారని, రోజురోజుకు దళి తు లు అణగారిన వర్గాలపై, మహిళల పైన,కుల వివక్ష అంటరానితనం దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయనిఅన్నారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మూడువేల ఏళ్ల కిందటి మనుస్మతిని తిరిగి ప్రవేశపెట్టడానికి కుట్రలు చేస్తుందని రాజ్యాం గాన్ని రక్షించుకోవడం మన బాధ్యత అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడల్లా రాజ్యాంగం రిజర్వేషన్లు రద్దువంటి దుశ్చర్యలకు తెరలేపుతుందన్నారు అంబేద్కర్ విగ్రహాలే కాదు అంబేద్కర్ విధానాలు దేశానికి ప్రపంచానికి ఎంతోఅవసరమని చెప్పారు. ఆయన ప్రసంగం ముగించిన అనంతరం వరంగల్ జిల్లా దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు హాజరై ప్రసంగించారు. సమావేశానికి వచ్చిన ప్రజలు అందరి ప్రసంగాన్ని ఆసక్తిగా ఆలకించారు. జన జాతర విజయవంతం చేసిన ప్రతి ఆరూరి కుమార్ పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిహెచ్‌రంగయ్య,ఎం. సాగర్, హనుమకొండ ఆనంద్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తరాల సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మలఅంబేద్కర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్, సాంబమూర్తి, ఉసిల్ల కుమార్, దాసరపు అనిల్, రహీం, చల్ల మల్లయ్య, దుర్గయ్య, మధుకర్, ఎల్లయ్య, యడల రవీందర్, ఆవుల ఉదయ్, పాల రవికుమార్, అక్కనపల్లి యాదగిరి, కేడల ప్రసాద్, ప్రజా సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.

మండలానికి హామీలకంటే అధిక నిధులు కేటాయింపు

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

గైర్హాజరైన ఐకేపీ ఏపీఎం రాజ్‌కుమార్‌పై ఆగ్రహం



నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో కోట్లాది రూపాయల అభివృద్ధి నిధుల వరద కొనసాగుతున్నదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఎవరూ ఊహించలేని విధంగా బీటీ రోడ్ల నిర్మాణాల కోసం రూ.28 కోట్ల నిధులు, రూ.30 కోట్లతో నల్లబెల్లి మండలం నుండి దుగ్గొండి మీదుగా గిర్నిబావి వరకు, గత ఆరు నెలల్లోని మంజూరై పనులు పూర్తి దశకు వచ్చాయన్నారు. గత నెల మార్చిలో కురిసిన అకాల వర్షాలు వడగళ్ల వానకు ధ్వంసమైన వివిధరకాల పంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ దుగ్గొండి మండలంలో ప్రత్యక్షంగా పర్యటించి నర్సంపేటలోని అన్ని మండలాల రైతులకు 38 వేలఎకరాలకు రూ.38కోట్లతో సీఎం కేసీఆర్ ఇన్‌పుట్‌సబ్సిడీని అందిస్తూ రైతులను ఆదుకోనున్నట్లు వివరించారు. దుగ్గొండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ కాట్ల కోమలభద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. మండలంలోని వివిధశాఖల అధికారులు పలు విధాల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. సర్వసభ్య సమావేశానికి ఏపీఎం రాజకుమార్ హాజరు కాకుండా తన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకోవడం పట్ల ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఎం రాజకుమార్ తో పాటు హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేయాలని ఎంపీడీవో కష్ణ ప్రసాద్‌కు హుకుంజారీచేశారు. మండలం పరిధిలోని 10 గ్రామ పంచాయతీల నూతన భవన నిర్మాణాలు ఏర్పాటుకు పట్ల పనులు ఎంతవరకు వచ్చాయని సంబంధిత పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లను ఎమ్మెల్యే అడగగా ఇప్పటివరకు ఒక గ్రామ పంచాయతీ కూడా పనులు ప్రారంభించ లేదని తెలుపగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, సంబంధిత అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తూ పదిరోజుల్లో పనులు ప్రారంభించి 90 రోజుల్లో భవన నిర్మాణాలు పూర్తిచేయాలని ఆదేశాలు జారి చేశారు. గ్రామపంచాయతీల నిర్మాణ పనుల బిల్లులను అందించడంలో పూర్తిస్థాయిలో బాధ్యత వహిస్తూ ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటానని సర్పంచ్లకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో సకాలంలో పంటలు వేస్తుంటే నర్సంపేట నియోజకవర్గం పరిధిలో సుమారు నెలరోజులు వెనుక వ్యవధితో వేయడం వలన రైతులు నష్టపోతున్నారని ఈ నేపథ్యంలోనే వడగండ్ల వాన అకాల వర్షాలు కురిసే సమయంలో రైతుల పంటలు చేతికొస్తున్నాయని తెలుపుతూ ప్రతి పంట ఏప్రిల్ 10వ తేదీ లోపే కోసే విధంగా పంటలు వేసుకోవాలని రైతులకు ఈ సందర్భంగా సూచించారు. పంటల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తూ గ్రామ గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేయడానికి త్వరలో ప్రభుత్వం నుండి సర్కిల్ విడుదల కానున్నట్లు తెలిపారు. రైతులకు కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు రూ.10వేలతో పాటు అకాల వర్షాలకు నష్టపో నష్టపోయిన పంటలకు ఇన్పుట్ సబ్సిడీ కింద ప్రతి రైతుకు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేసినట్లు ఈ కార్యక్రమాన్ని దేశంలోనే ఎక్కడ విధంగా కేసీఆర్ ప్రవేశపెట్టనున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలియచేశారు. గ్రామాలలో అభివద్ధి కోసం నిధులు తెచ్చే బాధ్యతనాదిఅని ఎమ్మెల్యే తెలుపుతూ దానిని ఖర్చుపెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులది అధికారులది అని ఎమ్మెల్యే సూచించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఎంపీటీసీ సుమన్ తీర్మానం సర్వసభ సమావేశంలో ప్రవేశపెట్టగా మిగతా ఎంపీటీసీలు బలపరిచారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీడీవో కృష్ణప్రసాద్, తహశీల్దార్ సంపత్ కుమార్, పంచాయితీ రాజ్ డీఈ ఇజ్జగిరి, ఎంపీవో శ్రీధర్ గౌడ్, ఏవో దయాకర్, ఎంపీటీసీలు యుగంధర్, పిండి కుమారస్వామి, సొసైటీ చైర్మన్లు ఊరటి మైపాల్, సుకినే రాజేశ్వర్ రావు, శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, పైడి, సర్పంచ్ లు విద్యాసాగర్ గౌడ్, నీలం పైడయ్య ,స్వామి, రేవూరి సురేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ముదురుకోల శారద కష్ణ, కొండం రమ విజేందర్ రెడ్డి,యుగంధర్, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు తదితరులు, పాల్గొన్నారు.

పేదల కళ్లల్లో వెలుగులు నింపడానికే జీవో నెం.58, 59లు

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-మట్టెవాడ

పేద గుడిసె వాసులకి పట్టాలు ఇప్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జీవో నెం.58,59లను తీసుకువచ్చారని ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న ప్రతి ఒక్క పేదవారు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ప్రజలను కోరారు. శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 11వ డివిజన్ పోతననగర్‌లో స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ లతో కలిసి గుడిసె వాసుల ప్రతి ఇల్లిల్లు కలియ తిరిగారు. వారితో ముచ్చటిస్తూ 58 ,59 జీవో కు సంబంధించిన వివరాలను వివరిస్తూ ప్రతి ఒక్కరు మీ సేవలో 58, 59 జీవోపై దరఖాస్తు చేసుకోవాలని సుచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేద గుడిసె వాసుల నివాస స్థలాలకు పట్టాలు ఇచ్చే ఉద్దేశంతో తీసుకొచ్చిన జీవో నెంబర్ 58, 59 పేద గుడిసె వాసులకు ఒక వరం లాంటిదని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో గత కొన్ని ఏళ్లుగా ఉంటున్నప్పటికీ పట్టాలు లేవని , అంతకు ముందు ప్రభుత్వాలు పట్టాలు పంపిణీ చేయనేలేదని అలాంటి పేద వారి ఇళ్లకు భరోసా ఇచ్చే విధంగా కెసిఆర్ గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గడువు లోపు పేద గుడిసె వాసులు 58 59 జీవోలపై దరఖాస్తు తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కల్పలత సూపర్ బజార్ ఉపాధ్యక్షులు షఫీ, టిఆర్ఎస్ నాయకులు సదన్, డివిజన్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జెడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు



నవతెలంగాణ-ఐనవోలు

రైతాంగ శ్రేయస్సుకోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలుకేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జెడ్పీ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు అన్నారు. శుక్రవారం నందనం రైతుసేవా సహకార సంఘం ఆధ్వర్యంలో పంథిని, పున్నేలు, వెంకటాపురం గ్రామాల్లో సంఘం అధ్య క్షులు డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆదేశాల మేరకు సొసైటీ ఉపాధ్య క్షులు తక్కళ్లపల్లి చందర్‌రావు నాయకత్వంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి రైతుధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర్‌రావు, చాట్ల అరుణ, సర్పంచ్ కరిమిల్ల ప్రేమలత పూర్ణచందర్‌రావు, సర్పంచ్ కత్తి దేవేందర్, గోకే రేణుక శ్రీనివాస్, గ్రామ రైతు కన్వీనర్ బండి శీను, ఏఈఓ సువర్ణ, మాజీ సర్పంచ్ బరిగల సదానందం, సొసైటీ డైరెక్టర్లు వడిచెర్ల శ్రీనివాస్, మాదారం సంపత్‌రావు, పూజారి రామచంద్రం, చింతా బాబు, మేటి చిరంజీవి, వెంకన్న ప్రతాప్ రావు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అండర్ రైల్వే జోన్‌లో నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వరంగల్

ధర్మసాగర్ విద్యుత్ సబ్ స్టేషన్ యందు విద్యుత్ సరఫరా లో అంతరాయం వల్ల నేడు అండర్ రైల్వే జోన్ ప్రాంతాల్లో నీటి సరఫరా జరగదని బల్దియా ఈఈ శ్రీరామోజు శ్రీనివాస్ తెలిపారు. విద్యుత్ అంతరాయం కారణంగా ధర్మసాగర్ 60 ఎంఎల్ డి నుండి నీరు విడుదల జరగక పోవడం వల్ల బల్దియా అండర్ రైల్వే జోన్ పరిధిలోని కరీమాబాద్, శివనగర్, రంగసాయిపేట, శంభునిపేట, తిమ్మాపూర్, సింగారం, మామునూరు, బొల్లికుంట, శాక రాశి కుంట, ఎస్ఆర్ఆర్ తోట, ఏకశిలా నగర్, కాశీ కుంట, ఖిలావరంగల్, ధూప కుంట, వసంతపురం , స్తంభంపల్లి, నక్కలపెల్లి, లక్ష్మీపురం, బట్టుపెల్లి, కడిపికొండ, రాంపూర్, మడికొండ ప్రాంతాలలో నేడు నీటి సరఫరా ఉండదని ప్రజలు సహకరించాలని కోరారు.

పంటనష్ట పరిహారం జాడేది ?



నవతెలంగాణ-ఆత్మకూర్

నెలరోజుల్లోనే రెండు సార్లు అకాల వర్షంతో రైతన్న కుదేలయ్యాడు..ఏ రైతు ను కదిలించినా కన్నీళ్లే వస్తున్నాయి. ఈ పాపం ఎవరిది ? కెసిఆర్ వారంలో ఇస్తానన్న పంట నష్ట పరిహారం నెల రోజులకు పైగా గడుస్తున్నా ఇంతవరకు ఒక్కపైసైనా ఒక్క రైతుకయినా ఇచ్చావా? కేసీఆర్ ఎనిమిదేళ్ళ పాలనలో పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు కుటుంబాన్నైనా ఆదుకున్న దాఖలా ఉందా ? అని బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి పెసర విజయచందర్‌రెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం మండలంలోని గూడెప్పాడ్ గ్రామంలో అకాలవర్షానికి పంటలు నష్టపోయిన రైతుల మొక్కజొన్న, వరి,మామిడి పంటలను విజయచందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.ఏడుస్తున్న రైతులను ఓదార్చి భరోసా ఇచ్చారు. ఎకరా మొక్కజొన్నకు రూ.50 వేలు, వరికి రూ.40 వేలు, మామిడికాయ రూ. 1లక్ష నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, జిల్లా కన్వీనర్ కసగాని రాజకుమార్, ఓబీసీ మండల అధ్యక్షులు వెల్దె సదానందం, బీజేవైఎం మండలఅధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, మండల నాయకులు బయ్య పైడి, కళ్యాణ్, బూత్ అధ్యక్షులు భయ్యా మాలగం, కోయిల బాబు, రైతులు మేక శ్రీనివాస్‌రెడ్డి, పరికి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌లో దళారుల దోపిడీ అరికట్టండి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ లో దళారుల దోపిడీని అరికట్టి, రైతులకు మద్దతు ధర అందేవిధంగా చూడాలని తెలంగాణ బీసీ రైతు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్‌రావు అన్నారు. శుక్రవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి బీపీ.రాహుల్‌ను వరికెల కిషన్‌రావు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు నేపథ్యంలో రైతులకు పరదాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-పరకాల

పట్టణ అభివద్ధిలో భాగంగా అభివద్ధి చేస్తున్న పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో నూతనంగా వందపడకల ఆసుపత్రిని రూ.35 కోట్లతో నిర్మిస్తుండగా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో బిల్డింగ్ పనులను పరిశీలించి ఆగస్టులోపు పనులను పూర్తిచేసేలా ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ఆర్డిఓ, తహశీల్దార్ కార్యాలయం సైతం పరిశీలించి నెలరోజుల్లోపు పనులను పూర్తిచేయాలని ,పనుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రత్యేక నిధులు మున్సిపాలిటీ నిధులతో మంజూరైన రూ.1 కోటితో నిర్మిస్తున్న వైకుంఠధామాన్ని పరిశీలించారు. అదనంగా రూ.60 లక్షలు మున్సిపాలిటీ అధికారులు ప్రతిపాదన ప్రభుత్వానికి పంపడం జరిగిందని ఆ నిధులు వచ్చాక పనులు త్వరగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. మున్సిపాలిటీ రూ.4.50 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ నిర్మితమవుతున్న బిల్డింగ్ పనులను పరిశీలించి త్వరలో పనులను వేగవంతం చేసేలా పూర్తిచేయాలని అన్నారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసేలా రోజు పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో జరుగుతున్న అభివద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగురు జైపాల్‌రెడ్డి, డిఎంహెచ్ ఓ సాంబశివరావు, ఆర్డిఓ రామునాయక్, తహశీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేషు, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య



నవతెలంగాణ-వర్ధన్నపేట

అవినీతిపరులైన ఎమ్మెల్యే లను శిక్షించకుంటే కేసీఆర్ ముఖ్యమంత్రి పదవికి తక్షణమే రాజీనామా చేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య అన్నారు.శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోఎస్సీ విభాగం మండల నాయకులు ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరకుడు వెంకటయ్య మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో దళితబంధు స్కీంలో రూ.2 లక్షల చొప్పున వసూలు చేసినట్లు ఆరోపించారు. ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యోగం ఉన్న విరి యొక్క బినామీ పేర్లపై తీసుకున్నట్లు కోడై కూస్తోందన్నారు. మొదటగా వర్ధన్నపేట నియోజకవర్గం నుండి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దళిత బంధు పథకంలో దళితుల వద్ద రూ.2 లక్షల నుండి రూ.3 లక్షలు చొప్పున లంచం తీసుకున్న ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రూ.3 లక్షలు లంచం తీసుకున్న అవినీతి పరులైన ఎమ్మెల్యేల జాబితాను ముఖ్యమంత్రి బహిర్గతం చేయాలన్నారు. ఆ తరువాత వారిపై అవినితి నిరోధక చట్టాల ప్రకారం వారిని కఠినంగా శిక్షించాలన్నారు. దళితబంధులో దోచుకున్న దళితేతర ఎమ్మెల్యేలపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి అని అన్నారు. కెసిఆర్ పరిపాలనలో అవినీతి గుట్టలు, గుట్టలుగా పేరుకుపోయిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతిని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి త్వరలో ఆధారాలతో సహా పేర్కొన్నారు. దళితుల వద్ద రూ.లక్షలు లంచం తీసుకున్న ఎమ్మెల్యేలను జైలుకు పంపి ముఖ్యమంత్రి గతంలో అన్నమాట నిలబెట్టు కొని తన నిజాయితీని నిరూపించుకోవాలన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్ సమ్మెట సుధీర్, ఎస్సీ విభాగం పట్టణ అధ్యక్షుడు చెరుపెల్లి బాబు,ఎస్సీ విభాగం మండల నాయకులు ఎర్ర శ్రీకాంత్, బంగారు సదానందం, బెజ్జం పాపారావు, ఆరెల్లి ప్రభాకర్, దొమ్మటి మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.

అధికార పార్టీ వారికే పంటనష్టం చెక్కులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులలో కేవలం అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే చెక్కులు ఇస్తున్నారని ఎలుకుర్తి హవేలీ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గీసుగొండ మండలం ఎలుకుర్తి హవేలీలో పంట నష్టపోయిన రైతులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఏవో హరిప్రసాద్ ను రైతుల నిలదీశారు. అకాల వర్షాలవల్ల పంట నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గీసుగొండ ఎంపీపీ భీమగాని సౌజన్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మార్చిలో వచ్చిన వర్షానికి నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరగాలని మూడు రోజుల్లో గ్రామ పంచాయతీ నోటీసుబోర్డు మీద పంట నష్టపోయిన రైతుల లిస్ట్ ఉంచాలని, లేనియెడల వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. స్థానిక జెడ్పీటీసీ అధికార పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు.

గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చినహామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేదిలేదని అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించాలన్నారు.

ప్రైవేట్ సంస్థల్లో రిజర్వేషన్లను అమలు చేయాలి



నవతెలంగాణ-వరంగల్

ప్రైవేట్ సంస్థల్లో రిజర్వేషన్లను అమలు చేయాలని బీఆర్‌హెచ్‌పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు చింత భాస్కర్ అన్నారు. వరంగల్ దేశాయిపేట చంద్ర కాంతయ్య మెమోరియల్ కళాశాల శుక్రవారం ఎస్సీ, ఎస్టీ యువతీ, యువకులకు బడుగు రిజర్వేషన్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రైవేట్ సంస్థల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయడానికి అవగాహన కల్పించడానికి కరపత్రాల పంపిణీ చేసినట్లు తెలిపారు. రిజర్వేషన్లు అమలు చేసే వరకు నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సారం కట్టయ్య, దామెర శ్యామ్, తరాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని నవోదయ హై స్కూలులో మే 1 నుండి 40 రోజుల పాటు విద్యార్థులకు నిర్వహిస్తున్న బ్యాక్ టు బేసిక్ ఉచిత సమ్మర్ క్యాంపు శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ పృథ్వీ శుక్రవారం తెలిపారు. వేసవి సెలవుల నేపథ్యంలో నిర్వహించనున్న సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బేసిక్, చేతి వ్రాతను మెరుగుపరుచుకొనుటకు ప్రముఖ గ్రాఫాలజిస్ట్‌చే శిక్షణ, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, కమ్యూనికేషన్, స్కిల్స్ ప్రాక్టీస్ టెస్ట్ ఉచితంగా నిష్ణాతులైన ట్రైనర్‌చే శిక్షణ ఇప్పించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో సజనాత్మకతను వెలికి తీసే దిశగా ఈ సమ్మర్ క్యాంపు దోహదపడుతుందని తెలిపారు. ఈ క్యాంపును 4 నుండి 10వ తరగతి విద్యార్థుల వరకు వినియోగించుకోవాలన్నారు.

ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 30లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9603788878,9948295243 నంబర్లలో సంప్రదించాలని పథ్వీ తెలిపారు.

ఎమ్మెల్సీ కడియంను కలిసిన సర్పంచ్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ జాతీయ స్థాయిలో ఇటీవల ఢిల్లీలో ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి కలిశారు. ఈ కార్యక్రమంలో లింగాలఘనపురం కడియం యువసేన అధ్యక్షులు (13వార్డ్ సభ్యులు) కొమ్ము రాజుల నర్సింహులు, సోషల్ మీడియా ఇంచార్జ్ గొరిగే రాజు తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన అధికారుల బృందం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంతో పాటు నాగారం గ్రామాల్లో వడగళ్ళ వానలో నష్టపోయిన రైతుల పొలాల వద్దకు అధికారుల బృందం వెళ్లి పంటపొలాలను శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వర్లు,ఎమ్మార్వో అంజయ్య, ఆర్ఐ వెంకటేశ్వర్లు వారితో పాటు లింగాలగణపురం గ్రామ సర్పంచ్ సాధం విజయమనోహర్, ఎంపీటీసీ భిక్షపతి, వెంకటేష్, ఆంజనేయులు, రాజశేఖర్, వీఆర్ఏ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

రైతు పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

రైతులు పండించిన ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ మండలం అమనగల్ గ్రామంలో పిఏసీఎస్, ఐకెపి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రంను, పర్వతగిరి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రంను మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలిపారు. రైతన్నలకు అండగా సీఎం కెసిఆర్‌ఉన్నారని, ప్రజలక్షేమం,సంక్షేమం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, సీఎం కేసీఆర్ అందరి గురించి ఆలోచించే మంచి మనిషి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి మౌనిక, జెడ్పిటిసి ప్రియాంక, ఏ.ఎం.సి. వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్, అశోక్, నర్సింగ్ వెంకన్న, ఉన్నారు.

వీర హనుమాన్ శోభాయాత్ర కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఓంకార నిలయ ప్రాంగణంలో ఉన్న హనుమాన్ మందిరం వద్ద వీర హనుమాన్ శోభాయాత్ర కరపత్రాల ఆవిష్కరణను ముఖ్యఅతిథులుగా ప్రముఖ వైద్యులు, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వహణ బాధ్యులు డాక్టర్ కుందుర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలు శుక్రవారం పాల్గొని ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 14న జరిగే వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని కోరారు. శోభయాత్ర కన్వీనర్ కొలుపుల శంకర్ మాట్లాడుతూ శోభాయాత్ర ఆంజనేయస్వామి ఆలయం నుండి ప్రారంభమై పట్టణ శివారులో ఉన్న దుబ్బ తండ హనుమాన్ ఆలయం వరకు,దుబ్బతండ హనుమాన్ ఆలయం నుండి పాలకేంద్రం వద్ద ఉన్న హనుమాన్ మందిరం వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పృథ్వీరాజ్, విజయభాస్కర్,చలువాది సత్యనారాయణ ప్రదీప్‌రెడ్డి,అలిషేరురవి, డాక్టర్ రామారావు, శివకుమార్, ఇంద్ర కిరణ్, ఇమ్మడిరాంబాబు, ఉప్పల నాగేశ్వరరావు, కొనుగంటి కపాకర్ రాజు,ఆమంచి దయాకర్,కస్తూరి పులేందర్, ఎనగందుల సంతోష్, సిహెచ్ భాస్కర్, మాశెట్టి జమున, రేగురి శ్రీధర్, చిట్యాల శంకర్, చీకటి రమేష్, సర్వి రాజేందర్, సర్వి నాగరాజు, హనుమాన్ మలాదారులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతీ రైతును గుర్తించాలి : టీపీటీఎఫ్



నవతెలంగాణ-మహబూబాబాద్

పంట నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలని పరిహారం ఇవ్వాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చెంచు శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ పిలుపు మేరకు మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో వేమునూర్ గ్రామంతో పాటు ఆ పరిధిలోని ఉత్తర తండా, రాయకుంట తండాల్లో అకాల వర్షాలకు, వడగళ్ల వానకు నేలమట్టమైన పంటలు, చేలను సందర్శించడం జరిగింది. సుమారు 12 మంది నాలమాససాయి, గుగులోత్ భిక్కు, వంకుడోత్రై శంకర్, బోడ రాజకుమార్, మాలోత్ రమేష్, బానోత్ వెంకన్న, బానోత్ బాల్య, వంకుడోత్ మాలు రైతుల పొలాలు, చేలు నేల మట్టమై ఉండి బురదలో పడిపోవడం వల్ల ధాన్యం గింజలు మొలకెత్తుతాయని, కుళ్ళిపోతాయని రైతులు తెలిపారు. పెట్టిన పెట్టుబడి కూడా రాకపోవడం, చేసినకష్టం వృథా కావడంతో రైతులు అప్పుల పాలయ్యే దుస్థితి ఏర్పడిందని అంటున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలం దరూ రైతుల పిల్లలేనని, రైతులు బాగుంటేనే మొత్తం సమాజం సంతోషంగా ఉం టుందన్నారు.ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతుల్లో ఏ ఒక్కరినీ మినహాయించకుండా ఆర్థిక సాయం అందించాలని, తడిసి పాడైన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంచు శ్రీశైలం, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బలాస్టి రమేష్, జిల్లా కార్యదర్శి చీకటి ఉపేందర్, మండల అధ్యక్షులు రాచకొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, బి.రాజు, డి.మోహన్, బి.మోహన్, కోడూరి శ్రీనివాస్, రఫీ, అవునూరి రవి, జి.మురళి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరికీ మే 1న ఆరోగ్య పరీక్షలు

కార్మిక శాఖ సహాయ కమిషనర్ పి.జగదీష్ కుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి జిల్లాలోని కార్మిక శాఖ యందు నమోదు కాబడి గుర్తింపు కార్డు పొందిన భవన నిర్మాణ కార్మికులందరికి కార్మిక శాఖ మహబూబాబాద్, కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ) హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో మే ఒకటో తేదీన మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాట చేసినట్లు కార్మిక శాఖ సహాయ కమిషనర్ పి.జగదీష్ కుమార్ తెలిపారు. దాదాపు యాభైకిపైగా ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు. మే1వ తేది నుండి 3వ తేది వరకు హెల్త్ క్యాంప్ జరుగుతుందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మొదటి విడుత బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల (చేపల మార్కెట్‌దగ్గర, శారద బుక్ స్టాల్ సందులో), తొర్రూర్ మండల కేంద్రంలో సమీకృత కూరగాయల మార్కెట్ వెనకాల ఉన్న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో, కేసముద్రం మండల కేంద్రంలో ఉప్పరపల్లి రోడ్‌లో ఉన్న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల యందు క్యాంపులు నిర్వహించబడతాయని తెలిపారు. కార్మికులు తమ లేబర్ కార్డ్ (నేటి వరకు రెన్యువల్ పునరుద్ధరణలో ఉండవలెను) తీసుకొని నేరుగా క్యాంపుకి వెళ్లి ఆరోగ్య పరీక్షలను చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం కార్మికుల కొరకు కేవలం మూడు రోజులే కాకుండా నిరంతరము కొనసాగుతుంది అన్నారు వివరాలకు కార్మిక శాఖ జిల్లా ఇన్చార్జి ఎండి అఫ్రోజన్ 9676065559 సంప్రదించాలని తెలిపారు.

ప్రభుత్వ భూముల రక్షణలో అధికారులు


నాయకపల్లిలో ప్రభుత్వ భూమికి ట్రెంచ్ పనులు



నవతెలంగాణ-గూడూరు

ప్రభుత్వ భూముల రక్షణలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మహబూబాద్ జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశాల మేరకు మండలంలోని నాయకపల్లి గ్రామంలోనీ 15వ సర్వే నెంబర్లు నాలుగు ఎకరాల భూమికి శుక్రవారం తహసిల్దార్ ఎమ్.అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ట్రంచ్ పనులను చేపట్టారు. 1998 లో అప్పటి ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద కొనుగోలు చేసిన ప్రభుత్వం అట్టి భూమిని ఆక్రమానికి గురికాకుండా నాలుగు ఎకరాల భూమి చుట్టూ ట్రెంచ్ పనులు చదును పనులు చేపట్టారు.

పంచాయతీ కార్యదర్శుల సమ్మె



నవతెలంగాణ-దంతాలపల్లి

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసును క్రమబద్ధీకరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు టెంట్ వేసి సమ్మెబాట పట్టారు. ప్రభుత్వం మా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమ్మెలో గున్నపెల్లి పంచాయతీ కార్యదర్శి బి.అక్షర చిన్నపిల్ల తల్లి ఉండడం బాధాకరమైన విషయం. ఈ కార్యక్రమంలో మధు, విజయ్, మధు, అక్షర, తదితరులున్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి






నవతెలంగాణ-నర్మెట్ట

ప్రభుత్వం రెగ్యులరైజేషన్‌పై సర్వీసుతో కూడిన జీఓ విడుదల చేయాలని, పంచాయతీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మె ప్రారంభించారు. శుక్రవారం నర్మెట్ట మండల కేంద్రం ఎంపిడివో కార్యాలయం ముందు శాంతియుతంగా సమ్మెను నిర్వహించారు.నర్మెట్ట జూనియర్ కార్యదర్శిలు మాట్లాడుతూ ప్రభుత్వం రెగ్యులరైజేషన్‌పై సర్వీసుతో కూడిన జిఓ విడుదల చేయాలని, లేని పక్షంలో నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని పంచాయతీ కార్యదర్శులు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు వంశీ, సుఖేష్ గిరి, అనిల్, నరేష్, శ్రీధర్, యాకోబ్, కళ్యాణి, సుజాత, వినయ్, పాల్గొన్నారు.

చిన్నగూడూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని మండల కార్యదర్శులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల ప్రోబేషనరీ కాలం పూర్తి అయి నాలుగేళ్ల అవుతున్న తమ ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో జారీ చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేస్తూ జీవోను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గార్ల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన క్రమబద్ధీకరణ హామీలను నెరవేర్చడానికి కృషి చేయాలని సీపీఎం రాష్ట్ర నాయకులు సూడి కృష్ణారెడ్డి, పి.సోమయ్యలు డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా స్థానిక ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెకు శుక్రవారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీలకు ఒక కార్యదర్శిని ఏర్పాటు చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఏర్పాటు చేసిన ప్రభుత్వం వారి చేత అన్ని రకాలైన పంచాయతీ పనులను చేయించిందని చెప్పారు.అదనపు భారంగా జాతీయ ఉపాధి హామీ పనులను అప్పగిస్తే జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమర్థవంతంగా ఉపాధి హామీ పనులు చేసారని అలాంటి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల తరువాత క్రమబద్ధీకరణ జరుగుతుందని చెప్పిన ప్రభుత్వం నాలుగేళ్ళు గడుస్తున్న వారిని క్రమబద్ధీకరించడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు.తక్షణమే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించి ప్రభుత్వం మాట నిలుపుకోవాలన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో సీపీఎం, న్యూడెమోక్రసి పార్టీల మండల కార్యదర్శులు కందునూరి శ్రీనివాస్, గుగులోత్ సక్రులు ఉండగా, సమ్మెలో పాల్గొన్న వారిలో కిషన్ నాయక్,సరిత, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, రమేష్, కిరణ్, మంగిలాల్, అనిల్, కుమార్, నరసింహారావు, సురేందర్, రాజేందర్, మహేష్, లలిత, సరస్వతి, కిరణ్, కిషోర్, అభిలాష్ తదితరులు ఉన్నారు.

పెద్దవంగర : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండలానికి చెందిన జేపీఎస్‌లు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం ప్రకారం జేపీఎస్‌ల ప్రొబెషనరీ గడువు ఈనెల 11 తో పూర్తయిందని, అయినప్పటికీ ప్రభుత్వం రెగ్యులరైజేషన్ గురించి ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ తక్షణం జీవో విడుల చేయాలని కోరారు. నాలుగేళ్ల ప్రొబెషనరీ కాలాన్ని సర్వీసు కాలంగా గుర్తించాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులందరినీ జేపీఎస్‌లుగా ప్రమోట్ చేయాలని. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల క్యాడర్ స్ట్రెంత్‌ను నిర్ధారించాలన్నారు. మరణించిన జేపీఎస్‌ల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, పరస్పర, స్పౌస్ బదిలీలకు అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేష్, మండల ఉపాధ్యక్షురాలు పావని, వీరన్న, రవి, రాజు, మణికుమార్, గీత, రమాదేవి, రజిత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శిలను మొదట మూడు సంవత్సరాలు ప్రొబేషనరీ పీరియడ్‌తో 15 వేల రూపాయల జీతానికి తీసుకున్నారని, ఆ సమయం పూర్తైన తరువాత 2022లో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి మరో సంవత్సరం పొడిగిస్తూ జీతం పెంచి రెగ్యులర్ చేస్తామని జీవో నెంబర్ 26 ద్వారా తెలియజేశారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం 4 సంవత్సరాలు పూర్తి అయిన కూడా రెగ్యులర్ చేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు 15రోజులు గడువు ఇచ్చి తమని రెగ్యులర్ చేయకపోతే సమ్మెకు వెళ్తామని ముందే సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని, అయినా ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెకు దిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




గూడూరు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గూడూరు మండల పరిషత్ కార్యాలయం ముందు మండలంలోని జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిర్వాదిక సమ్మెను చేపట్టారు. మండలంలోని 28 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో పాల్గొన్నారు. 4 సంవత్సరాల ప్రొహిబిషన్ పీరియడ్ పూర్తయిన వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జీవో జారీ చేయాలని కోరారు. సమ్మెకు సీనియర్ కార్యదర్శి జిల్లా అధ్యక్షులు ఆలీ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జెపిఎస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, జనరల్ సెక్రెటరీ రమేష్ వైస్ ప్రెసిడెంట్ రేణుక, రాజులు పాల్గొన్నారు.

12వ రోజుకు చేరిన వీవోఏల సమ్మె

నవతెలంగాణ-బయ్యారం

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్‌లో గత 20 సంవత్సరాలుగా నెలకు 3900 రూపాయలతో వెట్టిచాకిరి చేయించుకుంటున్న వీవోఏలకు నెలకు 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని, వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తూ పేస్కేల్ ఇవ్వాలని, వారికి ప్రమోషన్లు, బీమా సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. వీవోఏలు తమ సమస్యల పరిష్కారానికి నిరవధిక దీక్షలు చేస్తున్న బయ్యారం దీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ప్ సంస్థలో క్షేత్రస్థాయిలో పనిచేసే వివోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించకుండా ప్రభుత్వం వారిని కట్టుబానిసలుగా చూస్తున్నదన్నారు. మార్చి 18వ తేదీన సెర్ప్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ తీసుకొచ్చిన జీవోలో వివోఏలకు స్థానం లేకపోవడం శోచనయమన్నారు. గతంలో వీఆర్ఏలు, గ్రామపంచాయతీ వర్కర్లు, మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు లాంటివారు తమ సమస్యల పరిష్కారానికి సమ్మెలు చేసినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు వీవోఏల సమస్యల పై కూడా స్పందించడం లేదని, ఇది కేసీఆర్ నియంతత్వ వైఖరికి ఫ్యూడల్ స్వభావానికి నిదర్శనమన్నారు. వీవోఏలతో ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం చర్చలు జరపాలని, వారి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. వారి సమ్మెకు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు, పాయంసమ్మయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.




గూడూరు : తమ సమస్యల పరిష్కారం కోసం వీఓవోలు చేపడుతున్న నిర్వాహక సమ్మె శుక్రవారం నాటికి 12వ రోజుకు చేరింది. నిరసన కార్యక్రమంలో భాగంగా గూడూరు మండల కేంద్రంలో ఉన్న షాపులను తిరుగుతూ భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. మండల వివోఏల యూనియన్ అధ్యక్షురాలు దారం శ్రీలత, కార్యదర్శి నానబాల పురుషోత్తం, కోశాధికారి మల్లె బొయిన శ్రీలత, క్లస్టర్ బాధ్యులు కళ్యాణ్, లక్ష్మయ్య, సుగుణ, మల్లేష్, వెంకటలక్ష్మి, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కొమురం భీం స్ఫూర్తితో ఉద్యమించాలి

మే 5,6 తేదీలలో భద్రాచలంలో రాష్ట్ర మహాసభలు - దుగ్గికృష్ణ

నవతెలంగాణ-గార్ల

జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల పరిరక్షణకై ప్రాణాలు అర్పించిన కొమురం భీం, అల్లూరి సీతారామరాజుల పోరాట స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ఆదివాసీలు ఉద్యమించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుగ్గికృష్ణ అన్నారు.స్థానిక మంగపతిరావు భవనంలో శుక్రవారం చింత బాబు అధ్యక్షతన జరిగిన సంఘం మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వామపక్షాల ఒత్తిడి మేరకు ఆదివాసీల హక్కుల కొరకు తీసుకువచ్చిన పోడు భూముల చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కుట్రలు పన్నుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.అటవీ సంపద, అటవీ భూములను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడానికి బిజెపి ప్రభుత్వం పనుకుంటుందని ఆదివాసీల ప్రాంతాల్లో భూములు, ఉద్యోగాలు, హక్కులు వారికే ఉండాలని, రాజ్యాంగంలో పొందుపరచిన ఆదివాసీ గిరిజన హక్కులను పటిష్ఠంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసీల సంస్కృతి,జీవన స్థితి గతులు, అటవీ సంపదల వారసత్వాన్ని భవితరాలకు అందిస్తూ విద్య, వైద్యం అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దరఖాస్తులు చేసుకున్న పోడు సాగుదారులు అందరికీ పోడు హక్కులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మే 5,6 తేదీలలో భద్రాచలంలోజరిగే ఆదివాసీ గిరిజన సంఘ రాష్ట్ర మహసభలకు జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు హజరు అవుతున్నారని ఈ మహాసభలకు ఆదివాసీలు అధిక సంఖ్యలో హజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సదస్సులో రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, సూడి కృష్ణారెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు వజ్జా రామారావు, నాయకులు వెంకటేష్, రాంబాబు, కాంతారావు, వసంత రావు పాల్గొన్నారు.



కాంగ్రెస్ జోడో పాదయాత్రలో వర్గపోరు

నవతెలంగాణ-తరిగొప్పుల

పొన్నాల లక్ష్మయ్య, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నేతల మధ్య వర్గపోరు మరోసారి బహిర్గతమైంది. భారత్ జూడో యాత్రలో భాగంగా భట్టి విక్రమార్క పాదయాత్ర మండల పరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో శుక్రవారం ప్రారంభమైంది. పాదయాత్ర ప్రారంభంలో ఇరువర్గాల వారు తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగారు. ఇరు వర్గాలు భట్టి విక్రమార్కకు స్వాగతం పలికేందుకు పోటీపడ్డారు.ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పొన్నాల, కొమ్మూరి మద్దతుదారులు తమ తమ నేతలకు అనుకూలంగా నినాదాలు చేశారు. పరిస్థితి చేయి దాటక ముందే పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టారు. అనంతరం భట్టి విక్రమార్క ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక మహిళా ఆర్థిక సాధికారత కోసం డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తామని భట్టి పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించి ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగభృతి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి బిడ్డకు ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్యను అందిస్తామని భరోసాను కల్పించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పొన్నాల, కొమ్మూరి వర్గాలకి చెందిన కార్యకర్తలు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

భవిష్యత్ మనదే కష్టపడి పని చేయండి : భట్టి విక్రమార్క

నవతెలంగాణ-రఘునాథపల్లి

రానున్న ఎన్నికల్లో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రతి ఒక్కరూ కార్యకర్త కష్టపడి పని చేయాలని కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్క స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా పిలుపు నిచ్చారు.శుక్రవారం జనగామ జిల్లా నర్మేట మండలంలో జరిగిన పాదయాత్రలో భట్టి విక్రమార్కతో పాటు సింగపురం ఇందిరాను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ మనదే కష్టపడి పని చేస్తూ సమిష్టి కృషి చేయాలని వారు కోరారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు ఇస్తుందని వారు తెలిపారు. కేంద్రంలోని మతతత్వ బిజెపి పార్టీ, తెలంగాణలో బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఇంటింటా వివరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్, లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు కోళ్ల రవిగౌడ్, కావటి భాస్కర్ యాదవ్, ఎంపీటీసీలు అలిబిలి కృష్ణ, మండల ప్రచార కార్యదర్శి రాజకుమార్ పాల్గొన్నారు.



వినియోగదారులకు న్యాయం జరిగేలా కమిటీ కృషి చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

వినియోగదారుల హక్కులను కాపాడవలసిన బాధ్యతకమిటీపై ఉందని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు.శుక్రవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల ఫోరం సమావేశం అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను కాపాడవలసిన బాధ్యత కమిటీపై ఉందని అన్నారు. సభ్యుల సూచన మేరకు ఐకెపి సెంటర్లలో దళారీ వ్యవస్థకు తావు ఇవ్వకుండా తూనికలు కొలతలపై దృష్టి పెడతామన్నారు. అందుకు పర్యవేక్షణ జరిపి ధ్రువీకరణ పత్రం జారీ చేస్తామన్నారు.మండల స్థాయిలో వినియోగదారుల హక్కులు పై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు సహకారమందిస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు.మున్సిపాలిటీలలో పార్కుల నిర్వహణపై దృష్టి పెడతామని గ్రామీణ ప్రాంతాలలో కల్తీలపై తనిఖీలు చేపడతామని తెలియజేశారు.ఫోరం సభ్యులు కూడా వినియోగదారుల నష్టపోకుండా సహకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో వినియోగదారుల ఫోరం కమిటీ చైర్మన్ వింజమూరి సుధాకర్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు,డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, పౌరసంబంధాల అధికారి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు జాన్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు : చైర్మన్ చల్లలింగారెడ్డి



నవతెలంగాణ-గూడూరు

పిఎసిఎస్ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ చల్ల లింగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని వరి ధాన్యం సెంటర్లకే తీసుకొచ్చి ధాన్యం శుభ్రం చేసి, తేమశాతం 17లోపు ఉండేటట్టు జాగ్రత్త తీసుకున్నట్లయితే ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని, మండలంలో మొక్కజొన్న కొనుగోలు కూడా ఓడిసిఎంఎస్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం పిఎసిఎస్ ఆధ్వర్యంలో 9 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఏం.అశోక్ కుమార్, వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్, గూడూరు ఎంపీటీసీ కత్తి స్వామి, సొసైటీ డైరెక్టర్లు ఎడ్ల రమేష్, గ్రామ పెద్దలు సంపత్ రావు కటార్ సింగ్, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిన్నవంగర గ్రామంల్లో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఉపాధి హామీ కూలీల పనిదినాలు, కూలీ రేట్లు, తదితర వసతులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం. ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు ఎండవేడిమికి గురికాకుండా ఉదయం పూటే పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు.పనుల్లేని కూలీలకు ఉపాధిహామీపనులు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ యాకయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ బోయిని ఉపేందర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నష్టపోయిన బాధితులకు భూమి బదులు భూమి

దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీకాంత్ రావు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో ఇల్లెందు రోడ్‌లో ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ నిర్మాణంలో భూమి కోల్పోయిన బాధితుడు ఎండి ఇబ్రహీంకు విచారణ నిర్వహించి భూమి బదులు భూమి ఇస్తానని దేవదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీకాంత్‌రావు తెలిపారు.శుక్రవారం శ్రీకాంత్ రావు దేవాదాయ శాఖ అధికారులు, సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య పెట్రోల్ బంకు వద్ద స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు పెట్రోల్ బంకు నిర్మాణంలో దేవదాయ శాఖకు చెందిన భూమిని లీజుకు తీసుకొని నిర్మించారు. పెట్రోల్ బంక్ నిర్మాణంలో తన రెండు గుంటల వ్యవసాయ భూమి కోల్పోయానని ఎండి ఇబ్రహీం దేవాదాయశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో దేవదాయశాఖ అధికారులు వచ్చి విచారణ నిర్వహించారు.ఈ మేరకు శ్రీకాంత్‌రావు మాట్లాడుతూ రెవిన్యూ శాఖ అధికారులతో పూర్తిస్థాయి విచారణ నిర్వహించి తమ శాఖ అన్నతాధికాలకు నివేదికలు పంపించి భూమి కోల్పోయిన బాధితుడికి ఇబ్రహీంకు భూమి బదులు భూమి ఇస్తామని ఆ ధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. తన భూమి కోసం గత ఐదు సంవత్సరాలుగా తిరుగుతున్నానని ఇబ్రహీం తెలిపారు. భూమి పై విచారణ నిర్వహించి భూమి విషయం తేల్చాలని అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు సరిత కవిత బిక్షపతి పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నియోజకవర్గ పరిధిలో వెల్ది గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద మోటార్ సైకిల్‌పై గుడంబాను తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్ రావు తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో సీఐమాట్లాడుతూవాహనాల తనిఖీలో భాగంగా రఘునాథపల్లి మండలంలోని వెల్ది క్రాస్‌రోడ్డు వద్ద బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని ఆపి విచారణ చేయగా మూడు లీటర్ల గుడుంబా సీసాలో పట్టుకొని వెళ్తున్నట్లు చెప్పారు. గుగులోతు బిక్కు అనే తండావాసిగా గుర్తించి వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గుడుంబా తయారీ వివరాలు సమాచారం ఇస్తే, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జలీల్, హెడ్ కానిస్టేబుల్ యాకుబ్ పాషా, కానిస్టేబుల్ ఖలీమ్, పాల్గొన్నారు.









30 నుండి వేణుగోపాలస్వామి అధ్యయన బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-ఆత్మకూర్

రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి అధ్యయన బ్రహ్మోత్సవాలు ఈనెల 30 నుండి మే 5 వరకు వైభవంగా నిర్వహించబడతాయని ఆలయ పూజారి ఆరుట్ల మాధవమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 30న ఆదివారం సాయంత్రం స్వామి వారి ఉత్సవాలు ప్రారంభమైతాయని, 3న బుధవారం రోజున రాత్రి 8 గంటలకు వేణుగోపాల స్వామి కల్యాణోత్సవం నిర్వహించబడుతుందన్నారు. ఐదో తేదీ శుక్రవారం రోజున వ్యాస పౌర్ణమి సందర్భంగా స్వామివారికి మొక్కులు బండ్లు తిరిగే కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. అలాగే ప్రతిరోజు భజన మండలి చేత భజన సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి కృప కటాక్షాలు పొందాలని కోరారు.

బీజేపీ నేతలను కలిసిన గవర్నర్ దత్తాత్రేయ



నవతెలంగాణ-హనుమకొండ

హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ శుక్రవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని మాజీ ఎమ్మెల్సీ, మాజీ మేయర్ డాక్టర్ టి.రాజేశ్వర్‌రావు, రిటైర్డ్ సిఈ వేదిరె వెంకట్‌రెడ్డిలను కలిసివారి యోగక్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట బిజేపి జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజయ్య, మందబలయ్య, నాగపూరి రాజమౌళిగౌడ్, గుజ్జ సత్యనారాయణరావు, రావుల కిషన్, తోపచేర్ల అర్చన మధుసూధన్, తీగల భరత్ గౌడ్, జి.మహేందర్ రెడ్డి, కె.సత్యనారాయణ ఉన్నారు.

పీఎంశ్రీ పథకానికి గవిచర్ల మోడల్ స్కూల్ ఎంపిక

నవతెలంగాణ-సంగెం

మండలంలోని గవిచర్ల ఆదర్శ పాఠశాల ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా(పీఎం శ్రీ)పథకానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ముజీబర్ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్రప్రభుత్వం ప్రకటించిన జాబితాలో గవిచర్ల ఆదర్శ పాఠశాల ఎంపిక అవడం హర్షనీయమన్నారు.ఈ పథకం ద్వారా పాఠశాలకు మౌలిక సదుపాయాలు, స్మార్ట్ క్లాస్ రూమ్, డిజిటల్ లైబ్రరీ,అత్యాధునిక సైన్స్ పరికరాలు,కంప్యూటర్ ల్యాబ్, ఒకేషనల్ ల్యాబ్,ఎల్ఈడి లైట్లు,సోలార్ ఫ్యాన్లు,ఇతర సదుపాయలతో పాటు నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టవచ్చని అన్నారు.21వ శతాబ్దానికి అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించే విధంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తారని అన్నారు.పాఠశాలకు నిధుల మంజూరు అంతర్జాతీయ స్థాయిలో వసతులు కల్పిస్తారని పేర్కొన్నారు. పాఠశాలకు దేశస్థాయిలో పీఎం శ్రీ పథకంలో ఎంపిక అవ్వడం ఎంతో గర్వంగా ఉందని ప్రిన్సిపల్,అధ్యాపక బందం,ఎస్ఎంసి చైర్మన్,సభ్యులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ



నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ వార్డు పరిధిలోని 17,18,19 వార్డులలో బాలుర ఉన్నత పాఠశాల వద్ద స్థానిక కౌన్సిలర్లు పాలకుర్తి గోపి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ చేసుకోవాలని అన్నారు. పట్టణంలోని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు ప్రభుత్వం ఎంతో తోడ్పాటును అందించడంలో స్థానిక నిరుపేదలకు ,మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగురు జైపాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లు పేదవారికి ఉచిత వైద్యం చేయాలి

31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు



నవతెలంగాణ-హన్మకొండ

డాక్టర్లు తమ దగ్గరకి వచ్చే పేదవారికి ఉచిత వైద్యం అందించాలని గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం హన్మకొండ న్యూ శాయంపేట పద్మశాలి పరపతి సంఘం వద్ద జరిగిన గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, ఆయుర్వేదిక్ హాస్పటల్ వరంగల్ ఉచిత మెడికల్ క్యాంపును డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ అనిశెట్టి శ్రీధర్ గార్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని పేదవారికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని పేద ప్రజలకు మంచి వైద్యంతో పాటు మందులను ఉచితంగా ఇస్తుంది హాస్పిటల్ డాక్టర్స్ కు సిబ్బందికి వారి సేవలను వినియోగించుకోవాలని ప్రజలను కోరినారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, గుండు సదానందం, హాస్పిటల్ డాక్టర్స్ కేదారి, శ్వేత, కవిత ,జ్యోతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పబ్బ శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ-పరకాల

కాంగ్రెస్ పట్టణ ప్రధానకార్యదర్శిగా పబ్బశ్రీని వాస్ గౌడ్‌ను శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా నియామకానికి కృషిచేసిన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఇనుగాల వెంకటరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ బలోపేతానికి శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్‌రెడ్డి, నడికు డ మండల అధ్యక్షులు దేవేందర్‌గౌడ్, సీనియర్ నాయకులు బొచ్చుచందర్, చంద్రమౌళి, రంజాన్ అలీ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

మండల సభలో సర్పంచ్‌ల ఆగ్రహం





నవతెలంగాణ-ఎల్కతుర్తి

పనిచేసిన బిల్లులు ఇస్తారా, రాజీనామా చేయమంటారా అని సర్పంచ్‌లు ముక్తకంఠంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల సర్వసభ్య సమా వేశం ఎంపీపీ మేకల స్వప్న అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హనుమకొండ జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరయ్యారు. సర్పంచ్ లు గత నాలుగేళ్లుగా చేసిన పనుల బిల్లులు సక్రమంగా రావడం లేదం టూ, ఆవే దన వ్యక్తం చేశారు. ఒక్కో సర్పంచ్ రూ.10 లక్షల నుండి రూ.20 లక్షల వరకు పనులు చేశారని అప్పులకు వడ్డీ కట్టడానికి ఈ నాలుగేళ్ల కాలం సరిపోతుంది అ న్నారు. దీనికి జెడ్పీ చైర్‌పర్సన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ వీరి విషయాలను సంబంధిత మంత్రికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే దిశగా ప్ర యత్నిస్తానని హామీఇచ్చారు. చింతలపల్లి సర్పంచ్ కుడితాడి అనితరాజు మాట్లా డుతూ అనుబంధ గ్రామాలు ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత, సరిహ ద్దు నిర్ణయించకపోవడం వల్ల వచ్చే రెవెన్యూ ఆదాయం కోల్పోతున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకవర్గం స్పందించి వెంటనే సరిహద్దులు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గుజ్జుల రవీందర్ రెడ్డి, ఎంపీడీవో తూర్పాటి సునీత, వైస్ ఎంపీపీ తంగెడ నాగేష్, సర్పంచుల ఫో రం అధ్యక్షులు బూర్గుల రామారావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి



నవతెలంగాణ-సంగెం

తెలంగాణ ప్రభుత్వం అంధత్వ లోపం ఉన్న బాధితుల కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు, సర్పంచ్ పులుగు సాగర్ రెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని అంధత్వ లోపం ఉన్న వారు గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన శిబిరానికి సకాలంలో వచ్చి పరీక్షలు చేయించుకొని దష్టి తీవ్రత మేరకు కంటిచూపు అద్దాలు, మందులు పొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాయపు ప్రచూర్ణభాస్కర్ రెడ్డి, ఉపసర్పంచ్ జక్లిక రజితబలయ్య, వార్డుసభ్యులు, మెడికల్ ఆఫీసర్ సదానందం, ఆప్తామాలజిస్ట్ శ్యామ్, సూపర్‌వైజర్ గోవర్ధన్, ఏఎన్ఎం సుజాత, ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూలే, బీఆర్.అంబేడ్కర్ జనజాతర



నవతెలంగాణ-హన్మకొండ

మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతుల సందర్భంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల జన జాతర కార్యక్రమం పబ్లిక్ గార్డెన్స్ లోని నెరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో శుక్రవారం కేవీపీఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిలుగా ప్రొఫెసర్ ఏ.సీతారాంనాయక్ మాజీ ఎమ్మెల్యే , కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలబ్ బాబు , ప్రముఖ అంబేద్కర్ వాది జెబీ.రాములు హాజరై మాట్లాడుతూ మన దేశంలో మైనార్టీగా ఉన్న శూద్రులు, అస్పృషులు, మహిళలకు చదువు నేర్పించి నాగరికులుగా తీర్చిదిద్దిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే, అలాగే భారత రాజ్యాంగానిర్మాత, రిజర్వేషన్ల ప్రదాత, కులరహిత సమాజం కోసం తన తుదిశ్వాస వరకు కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ వారి జయంతులను పురస్కరించుకుని వారి ఆశయ సాధనకు సామాజిక సంఘాలను కలుపుకొని ఈ జన జాతర కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్పవిషయం అన్నారు.

అలాగే ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో బీజేపీ ప్రభుత్వం మన రాజ్యాంగాన్ని రద్దు చేసి 3వేల ఏళ్ల నాటి మనుస్మృతిని భారత రాజ్యాంగంగా ప్రవేశ పెట్టడం కోసం చూస్తుందన్నారు. స్వతంత్ర ఉద్యమంలో ఏ మాత్రం సంబంధం లేని, జాతీయ జెండా వ్యతిరేకించి, భారత రాజ్యాంగం ఈ దేశానికి పనికిరానిదాని ప్రకటించిన ఆరెస్సెస్ బీజేపీ దేశభక్తి ఫోజు పెడుతుందన్నారు. కాబట్టి బీజేపీ వల్ల రాజ్యాంగానికి ప్రమాదం పొంచిఉందన్నారు. దానికోసం ఈ ఆరెస్సెస్ బీజేపీ కి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. అలాగే ప్రభుత్వరంగ సంస్థ లను ప్రయివేట్‌పరం చేయడం, దళిత, గిరిజన బలహీన వర్గాల రిజర్వేషన్లు గండి కొడుతుందన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో 300శాతం దాడులు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. నూతన విద్య విధానం ముసుగు ధరించి పక్క మనువాదా విద్య విడనాన్నిఅమలు చేస్తున్నదని అన్నారు. దీనితో అణగారిన పేదలకు ఉన్నత విద్యను దూరం చేస్తుందని మండి పడ్డారు. అలాగే గిరిజనులకు 5,6 షెడ్యూలు లో పొందుపరిచిన హక్కులను రద్దు చేయడమే కాకుండా అడవి సంపదను అంబానీ, ఆదానిలకు కట్టబెట్టి గిరిజనులను అడవి నుంచి గెంటేసే కుట్రలు చేస్తుందన్నారు.

కాబట్టి రాజ్యాంగ రక్షణకోసం, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం, బిసి ల కుల గణన కోసం సామాజిక న్యాయం కోసం మత సామరస్యం కోసం ప్రభుత్వ రంగ సంస్థ పరిరక్షణకోసం కేంద్ర ప్రభుత్వ మనువాదా విధానాలను మట్టుబెట్టాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల చక్రపాణి, వాంకుడొతు వీరన్న, గొడుగు వెంకట్, కంచర్ల కుమరస్వామి, ఎండి అలీ, జంపాల రమేష్, జయశ్రీ, నోముల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణకు చైతన్య సదస్సులు ఏర్పాటు చేయాలి

జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారపెల్లి సుధీర్ కుమార్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

బాలల పరిరక్షణకు విడతలవారీగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారపెల్లి సుధీర్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఎల్కతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం అనంతరం మండల బాలల పరిరక్షణ బలోపేతంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమం ఎంపీపీ మేకల స్వప్న అధ్యక్షతన జరిగింది. శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుధీర్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీగ్రామం బాలల స్నేహపూర్వక గ్రామంగా మారాలని, బాల్యవివాహ రహిత గ్రామా లుగా నిలవాలని ఆకాంక్షించారు. నిరుపేద బాలబాలికల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసిందని ఆ సదుపాయాలను ఉపయోగించుకోవాలని కోరారు, సమస్యాత్మక గ్రామాలపై కమిటీలు దృష్టిసారించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎంపిపి మేకల స్వప్న మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీలు ఎంత చురుగ్గా ఉంటే ఆయా గ్రామాల్లో బాలల జీవితం అంత మెరుగ్గా ఉంటుందన్నారు. గ్రామ, డివిజన్, మండల స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి వాటిని బలోపేతం చేయాలని, బాలల రక్షణ సంరక్షణలో కమిటీల పాత్ర కీలకమైందన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశామని, విడత ల వారిగా కమిటీల ను బలోపేతంచేస్తూ బాలల పరిరక్షణకు కషి చేస్తున్నామని పేర్కొన్నారు. అందరి సహకారంతో బాలల స్నేహ పూర్వక సమాజ ఏర్పాటుకు చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. బాలరక్షా భవన్ కో-ఆర్డినేటర్ కే.శిరీష మాట్లాడుతూ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో బాలబాలికలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని కమిటీ పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలంలో బాల్య వివాహాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ముందస్తు సమాచారం తెలుసుకొని బాల్య వివాహాల నిలుపుదలకు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు.

సీడీపీవో పి.స్వరూప మాట్లాడుతూ చట్ట విరుద్ధంగా బాల్య వివాహాలను చేసుకొనేవారిపై, ప్రోత్సహించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పిల్లలు లేని దంపతులు చట్ట బద్ధ దత్తతకోసం సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ కమిటీ నియమ నిబంధనలకు సంబంధించిన కరదీపికలను జిల్లా పరిషత్ చైర్మన్, తహశీల్దార్ రవీందర్‌రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కజాంపురం దామోదర్, ఎంపీపీ చేతులమీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ బి.పద్మ, బాలల పరిరక్షణ అధికారి ఎస్.ప్రవీణ్ కుమార్, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ రాగి కష్ణమూర్తి, ఐసీపీఎస్ సోషల్ వర్కర్ జీ. సునీత, టీమ్ మెంబర్ బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిట్ దేశంలో ప్రథమస్థానంలో ఉండాలి : డైరెక్టర్



నవతెలంగాణ-కాజీపేట

దేశంలోనే నిట్ వరంగల్ ప్రథమ స్థానంలో వుండే విధంగా కషి చేస్తానని నిట్ వరంగల్ డైరెక్టర్ విద్యాధర్ సుబుధి అన్నారు. నిట్ వరంగల్ నూతన డైరెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయన శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తమకు రెండు ముఖ్యమైన ఎజెండాలు ఉన్నాయని, ఎన్ఐటీ వరంగల్‌లో రీసెర్చ్ పార్కును అభివృద్ధి చేసి సంస్థను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలన్నారు. కార్పొరేట్‌తో అనుబంధాన్ని మెరుగుపరచుకోనీ, మల్టీ డిసిప్లినరీ పరిశోధనను అభివృద్ధి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎస్ గోవర్ధన్ రావు,పిఆర్వో ప్రొఫెసర్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపద్మావతి ఒలంపియాడ్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం సోమిడి శివారులోని తాళ్ళ పద్మావతి ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. సైంటిల్లా అనే పేరుతో నిర్వహించిన ఈ వేడుకలకు త్రిపుల్ ఆర్ సినిమా కొమ్మఉయ్యాల పాట చైల్డ్ సింగర్ ప్రకృతిరెడ్డి, టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్‌మల్లిక్, విద్యా సంస్థల చైర్మన్ తాళ్ళ మల్లేశం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కతిక నత్యాలు, ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ తాళ్ళ మల్లేశం మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన విద్యతో పాటు శారీరక, మానసిక దఢత్వానికి అవసరమైన శిక్షణ, దేశ సంస్కతి సంప్రదాయాలపై అవగాహన కల్పించే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నామనితెలిపారు. జాతీయ, అంతర్జాతీయ ఇంగ్లీషు, ఒలంపియాడ్ పరీక్షలలో తమ విద్యార్థులు అనేక ర్యాంకులు సాధించి విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువును కష్టపడి కాకుండా ఇష్టంతో చదువుకునే విధంగా బోధనా వాతావరణాన్ని కల్పించడం ద్వారానే తమ విద్యార్థులు చదువుతో పాటు, వివిధ రంగాలలో ప్రతిభ కనబరుస్తున్నారన్నారు.

అనంతరం చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, వరుణ్, వైష్ణవి, చైతన్య ఇనిస్టిట్యూషన్స్ వైస్ ఛాన్సలర్ దామోదర్, ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రైతు భవనంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నాం

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ నగరం అబ్బనికుంటలో ఉన్న తెలంగాణ రైతు భవనాన్ని మోర్తాల చందర్ రావు కబ్జా చేయాలని చూస్తున్నారని సోమిరెడ్డి శ్రీనివాస్ తన బందంతో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆరెసంఘం నాయకులు ప్రకటించారు. ఇటీవల పలు పత్రికల్లో రైతు భవనం కబ్జాకు గురవుతున్నట్లు వచ్చిన వార్తలపై తెలంగాణ రైతు సంఘం (యుయస్ఎఫ్ఐ), ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రైతు సంఘానికి, రైతు భవనం నిర్మాణానికి కర్త, క్రియ, కర్మ చందర్‌రావు అని సంఘం తీర్మాణించిన మేరకే తన కుటుంబంతో భవన నిర్మాణం జరిగిన నాటి నుండి ఉంటున్నాడని ఆనాడు జిల్లా అధ్యక్షుడిగా ఉన్న శ్రీనివాస్ తన బృందం ఆమోదంతో జరిగిందేనని ఇందులో ఎలాంటి మోసం లేదని కబ్జా అనే పదానికి అర్థం లేదని నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు బాసిపాక రమేష్, కార్యదర్శి గోన కుమారస్వామి, కోశాధికారి కోస సంపత్ కుమార్, రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు, రాజేష్‌నాయక్, గణేష్, జండా రమేష్, శివాజీ, దూదుల సుధాకర్ పాల్గొన్నారు.

పీచరలో అంగన్వాడి స్కూల్ డే

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని పీచర గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు 1,2,3,4 కలిసి 3వ కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగాఅంగన్వాడి స్కూల్‌డే నిర్వహించారు. కార్యక్రమం లో పిల్లల అభివద్ధిని పరిశీలించి అస్సేస్మెంట్ కార్డులను అందించారు. తల్లులు, పిల్లలు ఆశాలు, ఆయాలు అంగన్వాడి కార్యకర్తలు రేణుక, జ్యోతిలక్ష్మి వనిత, జ్యోతి పాల్గొన్నారు.

ఆర్‌పీఐ రెండో విడత రథయాత్రను జయప్రదం చేయండి

ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రెండవ విడత రథయాత్రను వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం నుండి మొదలవుతుందని శుక్రవారం రోజున హనుమకొండలోని పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి 80శాతం ఉన్న ఎస్సీలతో ఓట్లతో ఈరోజు నువ్వు గద్దె నెక్కిన కేసీఆర్ దళితుడు ముఖ్య మంత్రి చేస్తానన్నావు, 3 ఎకరాల భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భతి , డబుల్ బెడ్‌రూమ్, ఇవన్నీ ఎక్కడికిపోయినాయి కేవలం గాలి మాటలు నిరుద్యో గులను యువకులను ఈరోజు రోడ్డు మీద పడేసినవ్. ఈరోజు హైదరాబాదులో 125 విగ్రహాల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కెసిఆర్ ఈ తొమ్మిది సంవత్సరాల పాలలో ఏఒక్కరోజు కూడా నీకు అంబేద్కర్ గుర్తురాలేదు కేవలం ఇప్పుడు తెలంగాణలో ఎలక్షన్లు వస్తున్నాయి కాబట్టి ఓట్లను దండుకోవడానికి ఈరోజు అంబేద్కర్ పేరుతో నువ్వు ఓట్ల రాజకీయం చేస్తున్నావు కేసీఆర్ తెలంగాణలో ఈరోజు ఎవరు బాగుపడ్డారు ఒక కేసీఆర్ కుటుంబం తప్ప, ఎవరు బాగుపడలేదు అన్నారు. తెలంగాణ లో ఈ యాత్రను తెలంగాణ ప్రజలు అందరూ ఆశీర్వదించాలి ఈ యాత్ర 50 రోజుల వరకు నడుస్తుంది హైదరాబాదులో భారీ బహిరంగ సభ తో లక్ష మందితో ఈ సభను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి రాందాస్ ఆట వాలే విచ్చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగోముల స్నేహలత, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిర కంటి సంజీవరావు, రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, ఆర్ పి ఐ పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మెబాట పట్టిన జేపీఎస్‌లు



నవతెలంగాణ-రాయపర్తి

జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన 4 ఏళ్ల గడువు పూర్తి అయినప్పటికీ రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన ఎలాంటి ఉత్తర్వులు రానందున తెలంగాణ పంచాయతీ సెక్రెటరీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉద్యోగాల క్రమబద్ధీకరణ, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నోటిఫికేషన్ లో ఇచ్చిన విధంగా గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులర్‌చేసి గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబెషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలి, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్య దర్శులనుసైతం జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించలని విన్నవించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన మొత్తం నిధులు విడుదల చేయాలని వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలి తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ జీపి కార్యదర్శుల మండల సంఘం అధ్యక్షుడు ఒడిపెల్లి రాజు, ఉపాధ్యక్షుడు అజిత్ రెడ్డి, రాజు, రాకేష్, అనిల్, మహేందర్, సంతోష్, వెంకటేష్, లక్ష్మీ దేవి, రోజా, అస్మా రాధిక, పూర్ణచందర్, తిరుపతి, అభిలాష, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ రైతుకు పరిహారం చెల్లించాలి : వ్యకాస

నవతెలంగాణ-శాయంపేట

మండలపరిధిలోని గ్రామాల్లో ఇటీవలకురిసిన అకాలవర్షాలకు మొక్కజొన్న వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నా యని, పంట నష్టపోయిన ప్రతి రైతు కు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు చిలుకల కొమురయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నేల వాలిన మొక్కజొన్న, వరి పంట క్షేత్రాలను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు సమగ్ర సర్వే చేసి 33శాతం పైగా నష్టపోయిన పంటలనే కాకుండా, వర్షాలతో నేలమట్టమైన పంటలను కూడా పరిహార జాబితాలో చేర్చాల తెలిపారు. వడగళ్ల వానతో నష్టపోయిన వరి ధాన్యానికే కాకుండా, అకాల వర్షాలతో గొలుసులు రాలిపోయిన వరిపంట నష్టంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించి నష్టపోయిన రైతులకు పరిహారం అం దించేలా చూడాలని కొమరయ్య కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంట తిరుపతి, చిలుకలరాజయ్య, మాదం శ్రీకాంత్, రవి, సతీష్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ ఐక్యతకు నిదర్శనం

నవతెలంగాణ-రాయపర్తి

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు కార్యకర్తల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తున్నాయని పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డిలు అన్నారు. ఊకల్, బాలాజీ తండా, కొండా పురం, గట్టికల్, పనీష్‌తండా, జగన్నాదపల్లి, దుబ్బతండా గ్రామాల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమ ఏర్పాటుకు ముఖ్య కార్యకర్తలతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి గ్రామాలను కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తున్నారని, అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారని తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి సూచన మేరకు అతి త్వరలో ఆత్మీయ సమ్మేళన కార్యక మాన్ని ఏర్పాటు చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజునాయక్, సర్పంచులు కుంచరపు హరినాథ్, కోదటి దయాకర్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎనగందుల మురళి, పార్టీ ముఖ్య నాయకులు ఉపేందర్ రెడ్డి, తెరల యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

రమేష్ కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాశిబుగ్గ

18వ డివిజన్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు వనం రమేష్ కుటుం బానికి శుక్రవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల మృతి చెందిన రమేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే నరేందర్ ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, మాజీ కార్పొరేటర్ కుందరపు రాజేందర్, డివిజన్ అధ్యక్షుడు గడ్డమీది రాజేష్‌ల ద్వారా రమేష్‌కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వస్కుల బాబు మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి ఎమ్మెల్యే నరేందర్, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా నిరం తరం కృషి చేస్తోందని, గ్రామాల్లో రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ లునావత్ కమల, జెడ్పీటీసీ బానోత్ సింగులాల్‌లు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని మాల్యా తండా, చౌటపల్లి, సోమారం గుంటూరుపల్లి,పర్వతగిరి, కల్లెడ, రావూరు,అన్నారం షరీఫ్,దౌలత్ నగర్ తదితర 9 గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. గోరుగుట్ట తండాలో నవజీవన్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ద్వారా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం,అలాగే దళారుల చేతిలో మోసపోకుండా సమీప గ్రామాలో రైతులు తమ ధాన్యాన్ని స్వతంత్రంగా అమ్ముకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ చిన్నపాక శ్రీనివాస్, జెడ్పి కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, ఏపీఎం తోటకూరి కష్ణమూర్తి ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,రైతు సమన్వయ కమిటీ సభ్యులు, రైతులు, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ డ్రైవర్‌కు రెండేళ్ల జైలు, జరిమాన

నవతెలంగాణ-శాయంపేట

2015 అక్టోబర్ 20న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మరణానికి కారకుడైన టిప్పర్ డ్రైవర్ బయగాని సాంబయ్యకు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ పరకాల మెజిస్ట్రేట్ లింగం శాలిని తీర్పును ఇచ్చినట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం 2015 అక్టోబర్ 20న ఏపీ 36 ఏఎక్స్ 7389 నెంబర్ గల టిప్పర్‌ను ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బయగాని సాంబయ్య తన టిప్పర్‌ని మందారిపేట నుండి గూడెప్పాడు వైపు అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుకుంటు వస్తూ కొత్తగట్టు సింగారం స్టేజివద్దకి రాగానే ఎదురుగా వస్తున్న టీఎస్ 07 టిఆర్ 8175 నెంబర్ గల ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. ద్విచక్ర వాహనంపై ఉన్న మునుకుంట్ల. కిరణ్, వడ్లూరి ప్రేమ్‌సాగర్ అక్కడికక్కడే మతి చెందినారు. ఈ ఘటనపై శాయంపేట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు కాగా, విచారణ జరిపి పోలీసులు ఛార్జ్ షీట్ ఫైల్ చేసి పరకాల కోర్టుకు సమర్పించారు. పరకాల మేజిస్ట్రేట్ సాక్షులను విచారించిన అనంతరం పరకాల మేజిస్ట్రేట్ అయిన లింగం శాలిని టిప్పర్ నడిపిన వ్యక్తికి రెండేళ్ల కఠిన కారాగారా శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పును ఇచ్చారు. ఈ కేసులో సాక్షులను విచారించడంలో ఏపీపీ ఏ.రుధిర, ఏ. కుమార్, సాక్షులను సక్రమంగా కోర్టులో ప్రవేశపెట్టి నిందితుడికి శిక్ష పడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించిన కోర్టు కానిస్టేబుల్ జే.శ్రీనివాస ప్రసాద్, పరకాల ఏసీపీ జె. శివ రామయ్య పరకాల రూరల్ సీఐ బి. శ్రీనివాసరావు, శాయంపేట ఎస్సై ఇమ్మడి వీరభద్రరావులను పరకాల జడ్జి అభినందించారు. రోడ్లపై వాహనాలను అతివేగంగా, అజాగ్రత్తగా నడపకూడదని, మద్యం తాగి వాహనాలను నడిపిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అట్టి వ్యక్తులను ఉపేక్షించేది లేదని పరకాల ఏసిపి జె. శివ రామయ్య హెచ్చరించారు.

టీజీకేఎస్‌యూ మండల అధ్యక్షుడిగా అశోక్



నవతెలంగాణ-పెద్దవంగర


తెలంగాణ గ్రామపంచాయతీ కారోబార్ సిబ్బంది యూనియన్ (టీజీకే ఎస్‌యూ) మండల నూతన అధ్యక్షుడిగా కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన కాసాని అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో టీజీకేఎస్‌యూ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సుమన్, ప్రధాన కార్యదర్శి దేవా, కోశాధికారిగా కళ్యాణ్, సహాయ కార్యదర్శిగా రమేష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా పోరాడుతానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన గ్రామ పంచాయతీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, కుమారస్వామి, ప్రమీల, వెంకటమ్మ యాకయ్య, ఎల్లమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.




అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలంగాణ దినపత్రిక





ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

నవతెలంగాణ-నర్మెట్ట



ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న అంటరానితనం అత్యాచారాలను రూపుమాపుటకు ప్రతీ నెల 28వ తేదీ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని నర్మెట్ట ఎమ్మార్వో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నర్మెట్ట మండలంలోని గండి రామవరం గ్రామంలో సర్పంచ్ జ్వాలా శ్వేతా కిషన్ ఆధ్వర్యంలో అంటరానితనాన్ని రూపు మాటకు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఖాజా మోహన్ నుద్దిన్, ఎస్సై జానీ పాషా, మండల వ్యవసాయ అధికారి డి.సంతోషి, ఐసిడిఎస్ అధికారి సునీత, ఏపీవో రమాదేవి, వైద్యాధికారి కిషోర్ విద్యుత్ అధికారి నర్సింహులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

ఎమ్మెల్యే రెడ్యానాయక్



నవతెలంగాణ-దంతాలపల్లి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ ఓలాద్రి ఉమ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి చీఫ్‌గెస్టుగా పాల్గొని మాట్లాడారు. పీహెచ్‌సీలో డాక్టర్ల పనితీరు సరిగా లేదని డీఎంహెచ్వోకు ఫోన్లో తెలిపారు. ఏదైనా బిల్లులపై ఉపసర్పంచ్‌లు సంతకాలు పెట్టకుంటే చెక్ పవర్ రద్దు చేయాలని ఎంపీడీవోకు చెప్పారు. కొన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉందని మిషన్ భగీరథ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్ సైట్లు ఓపెన్ కావడం లేదని ఎప్పుడు ఓపెన్ అవుతాయో తమకు సమాచారం ఇవ్వాలని ఎంపీడీవోను సర్పంచులు కోరారు.అనంతరం వివోఏలు తమ సమస్యలు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రం అందజేసి భిక్షాటన చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీవైస్ చైర్మన్ నుకల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీపీ ఉమా, రైతు బంధు మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి, తహశీల్దార్ శివాని, ఎంపీడీవో విజయ లక్ష్మి, ఎస్సై కూచిపూడి జగదీష్, ఎంపిఓ అప్సర్ పాషా, సర్పంచులు పెండ్యాల నరేష్, అల్లం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బిక్షాటన చేసిన వివోఏలు

నవతెలంగాణ-నెల్లికుదురు

వివోఎల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వివోఏలు ఒక్కరోజు బిక్షాటన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు అధ్యక్షుడు బిర్రు యాకయ్య,మండల అధ్యక్షుడు గుగులోతు హనుమంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం నాటికి నిరసన కార్యక్రమం 12 రోజులు చేరుకుందని అయినప్పటికీ ప్రభుత్వాలు మా సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమన్నారు. వివోఏలను సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనియెడల అందరిని కలుపుకొని సిఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను కూడా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏలు ఉషా ఉపేందర్, స్వాతి, శ్వేత, స్వప్న, రాధిక, ఇందిరా, ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, హైమా, రేణుక, యాగమ్మ, రాము, శ్రీను, అశోక్ వివోఏలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జిల నియామకం

నవతెలంగాణ-నెల్లికుదురు

బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిలుగా నామ బాధ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఆదేశాల మేరకు ఐదుగురిని నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం వారికి ఐడి కార్డులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిలు అయినా మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన ఎడ్ల మహేష్, ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన వంగాల ఈశ్వర్, పార్వతమ్మగూడెం గ్రామానికి చెందిన మట్టా సురేష్ రెడ్డి, బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన జెల ఉపేందర్, ఎర్రబెల్లి గూడెం గ్రామానికి చెందిన బొమ్మెర అనిల్‌లను ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి వారికి నియామక పత్రము అందించమని అన్నారు. మీరు పార్టీ నిర్ణయాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం పార్టీ చేసే కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహించాలన్నారు. నూతన సోషల్ మీడియా ఇన్చార్జులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో ఈ పదవులు అప్పజెప్పినందుకు పార్టీ అభివృద్ధికి నిరంతర కృషి చేస్తామని తెలిపారు. మా నియమకానికి సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్,జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి నవీన్‌రావు, వైస్ ఎంపీపీ వెంకటేష్, పార్టీ ప్రధాన కార్యదర్శిలు విన్నాకుల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ విజయ్ యాదవ్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్‌గౌడ్ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు బానోత్ భీముడులకు కృతజ్ఞతలు తెలిపారు.

జూనియర్ పంచాయితీ కాంట్రాక్ట్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జూనియర్ పంచాయితీ కాంట్రాక్ట్ సిబ్బందిని క్రమబద్ధీకరించి, నాలుగేళ్ల ప్రొబిషనరీ కాలాన్ని సర్వీసుగా పరిగణించాలని జిల్లా జూనియర్ పంచాయితీ కార్యదర్శిల గౌరవ అధ్యక్షులు కుందూరి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో చిల్పూర్, జాఫర్‌ఘడ్, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల పరిధిలో జూనియర్ పంచాయితీ కార్యదర్శి సంయుక్తంగా మండల అధ్యక్షుడు లకావత్ సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 ఏండ్ల ప్రొబిషనరీ కాలం తదనంతరం సర్వీస్‌ను క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం నోటిఫికేషన్‌లో పేర్కొందన్నారు. ఏ ప్రభుత్వ ఉద్యోగికైనా రెండేళ్ల ప్రొబిషనరీ ఉంటుందని, నిరుద్యోగ సమస్య కారణంగా వృత్తి రీత్యా గ్రామస్థాయిలో సేవలు అందిస్తూ వస్తున్నామన్నారు. 2022 నాటికి 3ఏండ్ల ప్రొబిషనరీ ముగిసినప్పటికీ రాష్ట్ర ఏకపక్షంగా నోటిఫికేషన్ విరుద్ధంగా 2021లోనే 26 జీఓ తెచ్చి, ప్రొబిషనరీ కాలం మరొక్క ఏడాది పెంచిందన్నారు. సీఎం కేసీఆర్‌పై నమ్మకంతో పాటిస్తూ వస్తున్నామన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రతీ సంక్షేమ, అభివృద్ధి పథకాలైన పల్లెప్రగతి, స్వచ్ఛభారత్ మిషన్, హరితహారం, ఉపాధి హామీ పథకం అమలు తమ వంతుగా కీలక పాత్ర పోషించిన కారణంగా జాతీయ స్థాయిలో రాష్ట్రంలో అనేక అవార్డులు గ్రామ పంచాయితీలకు అందినాయన్నారు. ప్రభుత్వం తరపున చర్చలకు పిలుపు నిచ్చి విఫలం అయిన కారణంగా నిరవధిక సమ్మెను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. తమకు న్యాయం జరిగే వరకూ సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు తిరుమల రెడ్డి, తాళ్ళపల్లి రాజు, ఉపాధ్యక్షుడు ఇల్లందుల సురేందర్, జేసు మణి, శారద, వేణు గోపాల్, అనురాధ, శేఖర్, భవాని, అశోక్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలోగా పోత్కనూరి నాగరాజు



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన పోతుకనూరి నాగరాజు తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెలోగా ఎంపికయ్యాడు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ ఆడిటోరియంలో జరిగిన తెలంగాణ అకాడెమి అఫ్ సైన్సెస్ ఇండక్షన్ కార్యక్రమంలో జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కట్ట నర్సింహా రెడ్డి చేతులమీదుగా అసోసియేట్ ఫెలో ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. నాగరాజు ఉస్మానియా యూనివర్సిటీ నుండి భౌతిక శాస్త్రంలో పిహెచ్‌డి పూర్తిచేసి అంతర్జాతీయ జర్నల్స్‌లో 53 పత్రాలు ప్రచురించండం తోపాటు, కేంద్ర ప్రభుత్వంచే ఎర్లీ కెరీర్ రీసెర్చ్ అవార్డు పొందడంతో పాటు 3 పరిశోధన ప్రాజెక్ట్స్ పూర్తిచేశారు. అంతేగాక జాతీయ, అంతర్జాతీయ పేటెంట్స్ పొందారు. గత దశాబ్ద కాలం నుండి శాస్త్ర సాంకేతిక రంగానికి చేసిన కృషితో పాటు 18 సంత్సరాల సుదీర్ఘ బోధన అనుభవంతో గుర్తింపు లభించిందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

ఫిల్టర్ బెడ్ మోటార్ పైపుల మరమ్మత్తులు

నవతెలంగాణ-గార్ల

రానున్న తీవ్ర వేసవికాలం నేపథ్యంలో పట్టణ ప్రజలకు మంచినీటి సమస్యలు తలెత్తకుండా ఫిల్టర్ బెడ్‌కు సంబంధించిన మోటర్ పైపులైన్‌లను మరమ్మత్తులు చేయిస్తున్ననట్లు సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీ అధ్వర్యంలో స్థానిక పాఖాల ఏటి సమీపంలో ఉన్న ఫిల్డర్ బెడ్‌లో మరమ్మత్తులకు గురైన మోటార్ పైపులను శుక్రవారం దగ్గరుండి మరమ్మత్తులు చేయించారు.మిషన్ భగిరథ నీటి సరఫరాలో అప్పుడు అప్పుడు అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో మేజర్ పంచాయతీ అధ్వర్యంలో ఫిల్టర్ బెడ్ ద్వారా పట్టణ ప్రజలకు మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండ పాత పైపు లైన్‌కు మరమ్మత్తులు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. మరమ్మత్తు పనులను పరిశీలించిన వారిలో ఉప సర్పంచ్ కందునూరి మహేశ్వరావు ఉన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి చెందింది

ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్



నవతెలంగాణ-నెల్లికుదురు

పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా పూర్తి స్థాయిలో కేసీఆర్‌తోనే అభివృద్ధి చెందిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని జడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావులతో కలిసి శుక్రవారం లబ్దిదారులకు పంపిణీచేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు రకాల సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ఎంతగానో తోడ్పడినాయని తెలిపారు. ప్రజలు మరోసారి కూడా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకోవడానికి ముందుకు వస్తున్నారన్నారు. ఇలాంటి తరుణంలో ఓర్వలేని బిజెవి, కాంగ్రెస్ పార్టీల నేతలు ఏవేవో మాట్లాడుతున్నారని, అసలు మీరు ఏం చేశారో చెప్పాలన్నారు. త్వరలోనే దళిత బంధు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కోడు భూముల హక్కు పత్రాలు సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందనిన్నారు. గ్రామాలలోని సర్పంచ్, ఎంపీటీసీ గ్రామ అధ్యక్షులు కూర్చొని పేర్లను సెలెక్ట్ చేసారన్నారు. దళిత బంధు స్కీంలో దళారి వ్యవస్థ నచ్చినట్లయితే వారికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, ఎంపీటీసీ వెన్నాకుల వాణి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష, పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా మండల కోఆర్డినేటర్లు భూక్య బాలాజీ నాయక్, కాసం వెంకటేశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్,ప్రధాన కార్యదర్శి వేన్నాకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు భూముల శ్రీనివాస్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు భీముడు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, పులి రామ చంద్రు, ఆదిరెడ్డి, పాశం రమేష్, రాయల ఉప్పలయ్య, వివిధ గ్రామాల సర్పంచ్చు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్యాసినో ఆటకు అలవాటు పడి వరుస చోరీలు

నవతెలంగాణ-పాలకుర్తి/దేవరుప్పుల



భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాల్సిన యువకుడు క్యాసినో ఆన్లైన్ ఆటకు అలవాటుపడి వరుస దొంగతనాలకు పాల్పడుచున్నాడు. వరుస దొంగతనాలకు పాల్పడిన యువకున్ని శుక్రవారం పాలకుర్తి సర్కిల్ కార్యాలయంలో అరెస్టు చేశామని వర్ధన్నపేట ఏసిపి సుందరగిరి శ్రీనివాసరావు తెలిపారు. ఏసిపి శ్రీనివాసరావు, పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్‌లు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా దేవరుప్పుల మండలం మాధాపురం, లాకావత్ తండాతో పాటు పలు ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న యువకున్ని దేవరుప్పుల మండలం కోలు కొండ రాజన్న దాబా వద్ద అరెస్ట్ చేశామని తెలిపారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బెల్లి సందీప్ క్యాసినో ఆన్లైన్ ఆటతో పాటు జల్సాలకు అలవాటు పడ్డాడని. ఎలాగైనా డబ్బు సంపాదించాలన్న కోరికతో జనగామ జిల్లా జఫర్గడ్, పాలకుర్తి మండలం దర్దెపల్లి గ్రామాలతో పాటు ఈనెల 11న దేవరుప్పుల మండలం మాధపురం, లాకావత్ తండాలో ఇళ్లలో ఎవరు లేని సమయంలో తాళాలు పగులగొట్టి నగదు, గోల్డ్ నెక్లెస్ ఎత్తుకెళ్లాడని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దేవరుప్పుల మండలంలోని కోలుకొండ వద్ద వెహికిల్ చెకింగ్ చేస్తున్న క్రమంలో నిందితునిపై అనుమానం వచ్చి అదుపులోకి తీసుకోగా దొంగతనం ఒప్పుకున్నాడని. అతని వద్దనుంచి గోల్డ్ నెక్లెస్, 55 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిందితుడు సందీప్‌కు ఇంట్లోని కుటుంబ సభ్యులు కూడా సహకారం అందిస్తున్నట్లు విచారణలో తేలిందని ఏసిపి శ్రీనివాసరావు తెలిపారు. నిందితుడి నానమ్మ కనకలక్ష్మి, తండ్రి సమ్మయ్యలు దొంగిలించిన సొమ్మును అమ్మేందుకు సహకరించే వారని తెలిపారు. వారిద్దరిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చోరీ కేసును చాకచక్యంగా చేధించి నిందితున్ని అరెస్ట్ చేసిన పాలకుర్తి సిఐ డి. విశ్వేశ్వర్, దేవరుప్పుల ఎస్సై రమేష్, సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. వారికి మెమెంటో అందించేందుకు సిపిని కోరుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎస్సై తాళ్ల శ్రీకాంత్,హెడ్ కానిస్టేబుల్ త్యాగరాజు, కత్తుల సోమలింగం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలలో తూకాలు జరిపించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



యాసంగి వరి,మొక్కజొన్న తదితర పంటలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా వెంటనే తూకాలు నిర్వహించాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం సంఘ జిల్లా నాయకులు గజ్జి యాకయ్య డిమాండ్ చేశారు. మండలంలోని చర్లపాలెం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా హాజరైన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటి అంటూ విమర్శించారు. రైతులు అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోతుంటే వేడుకలలో మునిగి ఉండటం సరికాదని అన్నారు.గత వారం పది రోజుల నుండి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు పోసుకొని రైతులు హరిగోశపడుతున్నారన్నారు. గత మూడు, నాలుగు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలు గాలి దుమ్ము రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే రైతుల వద్ద దళారీలు ఇష్టానుసారంగా కొనుగోలు చేశారని ఇంకా తూకాలు ఆలస్యం చేయటం వల్ల దళారీలకే లబ్ది చేకూరుతుందని రైతు నిలువు దోపిడీ గురవుతున్నాడని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు జోక్యం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన తూకాలు జరిపించాలని, తేమ పేరుతో తాలు పేరుతో రైతులను ఇబ్బందికి గురి చేయకుండా చూడాలన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు శాశ్వతమైన స్థలాన్ని శాశ్వత నిర్మాణాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని యాకయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్న యాకయ్య, వెంకన్న, సాయిలు, మధు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-దంతాలపల్లి

మండలంలోని రామవరం గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన లక్ష్మి గ్రామసంఘం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎంపీపీ ఉమా మల్లారెడ్డి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని రైతులు మోసం చేస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను ఏ గ్రేడ్ రకానికి 2060 రూపాయలు, కామన్ గ్రేడ్ రకానికి 2040 రూపాయల ప్రభుత్వం అందించే మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు తండ స్వప్న, ఏపిఎం చిలుక సంజీవరావు, సర్పంచ్ సారంగపాణి, సిసి బానోతు వెంకన్న, కమిటీ నిర్వాహకులు దైద రంబాయి, శోభ, స్వప్న, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారంమండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల కుమార్, ఉప సర్పంచ్ నీల ఐలయ్య, ఎంపిటిసి సింగపురం దయాకర్, కో ఆప్షన్ సభ్యులు క్రిష్ణారెడ్డి, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర సాధ్యమని,రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల అంజలి ఐలయ్య,ఉపసర్పంచ్ నలుగురి రామలింగం, పిఎసిఎస్ డైరెక్టర్ బాపు రెడ్డి,రైతు బంధు సమితి అధ్యక్షుడు కేతిరెడ్డి నరసింహారెడ్డి, సెంటర్ ఇన్చార్జి జ్యోతి, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వడగళ్లతో నష్టపోయిన పంటల వివరాలు తెలుసుకొని రైతులను పరామర్శించేందుకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులతో 4 బృందాలను నియమించారు.వారిలో మాజీ కేంద్రమంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ ఒక బృందానికి చైర్మన్‌గా ఉన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారీ వర్షాలు, వడగళ్లతో మహబూబాబాద్ నియోజకవర్గంలో వేల ఎకరాలు నష్టపోయిన వారిని ప్రభుత్వం సర్వే చేయించి,నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు అధైర్యపడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నష్టపోయిన రైతుల వివరాలను తన దృష్టికి తీసుకోరావలని కార్యకర్తలకు, నాయకులకు పిలుపు నిచ్చారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి, ప్రత్యక్షంగా పరిస్థితులు పరిశీలించి, పంట నష్టం వివరాలు,పంటల కొనుగోళ్లు, జరుగుతున్న ఆలస్యం తదితర అంశాలపై నివేదికలు పీసీసీకు ఇచ్చి, నష్టం వివరాలు అంచనా వేశాక, పంట కొనుగోలు, ప్రభుత్వ నిర్లక్ష్యం తదితర అంశాలపై సమావేశమై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు.వారి వెంట మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నునవత్ రాధ ఉన్నారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న ,మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,సింగల్ విండో బ్యాంక్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, ఎంపీటీసీలు బాలు నాయక్, కందాల కృష్ణమూర్తి, వెంకటేష్, సీనియర్ నాయకులు సతీష్, గ్రామ అధ్యక్షులు కొమటిపల్లి, శ్రీను, మసాడి శ్రీనివాస్, రాంబాబు, ఉన్నారు.

గూడూరు : అకాల వర్షంతో నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలని మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం మరిసి కేవలం రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ ప్రభుత్వం ఊగిసలాడుతుందని ఉద్యోగ చేశారు ఇటీవల అకాల వర్షం కురిసి నష్టపోయిన పంటలను ప్రజాప్రతినిధులు పరిశీలించి పరిహార అందించవలసిన వారు పట్టించుకోకపోవడం దురదష్టకరమన్నారు. ప్రతిరైతుకు ఎకరానికి 25 వేల చొప్పున పరిహారంఅందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు లూనావత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నునావత్ రమేష్, మండల అధ్యక్షులు కత్తి స్వామి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకటి ఉప్పలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎండి పాషా, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్ వేం వాసుదేవారెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ ప్రోగ్రాం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలోని అంజయ్యనగర్‌లో అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం ఈసీసీ ఈ ప్రోగ్రాంను నిర్వహించడం జరిగిందని అంగన్వాడీ టీచర్ గణపురం కవిత తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు, నాలుగు సంవత్సరాల పిల్లలకు అసైన్మెంట్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్డులో పిల్లల శారీరక, సామాజిక, వ్యక్తిగత భావోద్వేగా, మేధో వికాసం, భాషలు నేర్చుకునే విధానం బడికి సంసిద్ధత అనే అంశాలపై పిల్లల తండ్రులకు పిల్లల ద్వారా వారి వివరాలను స్టార్స్ రూపంలో తెలియడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జేపీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-పాలకుర్తి

జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శులు శాంతియుత నిరవధిక సమ్మెను చేపట్టారు. సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ఉద్దేశించి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు యుగేందర్, జిల్లా నాయకులు గూడ రమ్యలు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం పూర్తయినందున జేపీఎస్‌లను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.హక్కుల సాధన కోసం ఉద్యోగత భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు టీఎన్జీవో పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు సిహెచ్ లింగయ్య సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్, మహేష్, చంద్రశేఖర్, శిరీష,అనూష, విద్యాసాగర్, వెంకటేష్, సతీష్, రాజు, మహేందర్ పాల్గొన్నారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వేద రాజేష్, ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గణేష్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ పీరియడును కలపాలని నిరవధిక సమ్మెను శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి గ్రామస్థాయిలో గ్రామపంచాయతీల అభివృద్ధికి కీలక పాత్ర పోషించామని, మమ్ములను ఎందుకు రెగ్యులరైజ్ చేయడం లేదని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ట్రెజర్ శరత్, అశ్విని, అరుణ, రాజమని, సరిత, విప్లవ రమ, సునీత, సాగరిక, వివిధ గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రమాద బీమా ఇన్సూరెన్స్ కల్పించాలి : శ్రీధర్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మార్కెట్ యార్డ్‌లో పని చేసే హమాలీ కూలీ కార్మికులకు మార్కెట్ లైసెన్స్, ప్రమాద బీమా సౌకర్యం, పిఎఫ్, ఈఎస్ఐ, యూనిఫామ్ ఇవ్వాలని హమాలీ యూనియన్ అధ్యక్షులు మిట్ట గడుపుల వెంకన్న అధ్యక్షతన వినతి పత్రం కేసముద్రం మార్కెట్ చైర్ పర్సన్ నీలం సుహాసిని దుర్గేష్‌కు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శివారపు శ్రీధర్ మాట్లాడుతూ కేసముద్రం మార్కెట్ పరిధిలో పనిచేసే హమాలీ కూలీ కార్మికులకు మెరుగైన సౌకర్యాల కోసం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ)నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని, కేసముద్రం పరిధిలో పనిచేసే కార్మికులకు, బీహార్ వలస కార్మికుల కారణంగా పని లేకుండా పోతుందని, బీహార్ కార్మికులను కూడా అదనపు పని చేయిస్తూ పని భారం పెంచుతున్నారని, రాత్రి వేళల్లో కూడా పని చేపిస్తున్నారని, దీనివల్ల కార్మికులు ప్రమాదాల బారిన పడుతున్నారని వారు అన్నారు. ఈ ప్రమాదాలు బారిన పడిన కార్మికులకు మార్కెట్ లైసెన్స్ కార్డులు లేకపోవడం వల్ల వారికి అందాల్సిన బెనిఫిట్స్ అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పరిశ్రమల నుండి గ్రూప్ ఇన్సూరెన్స్ కట్టించి కార్మికులకు చట్టపరంగా అందే ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనియెడల కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా నాయకులు మిట్ట గడపల వెంకన్న, హమాలీ యూనియన్ ఏరియా కార్యదర్శి బండి రాజు, ఉపాధ్యక్షులు జీలకర్ర బాబు, నాయకులు భూక్య బిచ్చ, మహంకాళి వెంకన్న, కాసు సూరయ్య శ్రీనివాసరెడ్డి, గుండెల సురేష్, బానోత్ ఈరూ, శీలం శేఖర్, సంజీవ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న

నవతెలంగాణ-పాలకుర్తి



హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ఏప్రిల్ 29న చలో హైదరాబాదు, లేబర్ కమిషనర్ ఆఫీస్ ధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 5 లక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ వస్తే కార్మికుల బతుకులు మారుతాయని, బాధలు తీరుతాయని హమాలీ కార్మికులు ఆశించారని, కార్మికుల ఆశలు నిరాశగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి హమాలి కార్మికులు ఎదురుచూస్తున్న వెల్ఫేర్ బోర్డును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 55 సంవత్సరాలు దాటిన హమాలీ కార్మికులకు నెలకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈనెల 29న ఛలో లేబర్ కమి షనర్ ఆఫీస్ ధర్నాను హమాలీలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబటి సోమయ్య, షేర్ సమ్మయ్య,తోట రాజు, పెండ్లి భాస్కర్, ఏ.కొమురయ్య, జి.కుమార్, ఏ.సమ్మయ్య, పరశురాములు, పెద్దపురం, అశోక్, రామచంద్రం, నాగేష్, ఫరీదు,సారయ్య, ఎల్లయ్య, యాదగిరి, సమ్మయ్య, యాకయ్య, అబ్బాస్, రాజు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా యాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

తెలంగాణ భరోసా యాత్రను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి వెంకటస్వామి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో బహుజన వ్యాపారి చింత దేవదాస్ ఈనెల 7న జరిగే భరోసా యాత్రకు నిధి సేకరణలో భాగంగా ఆర్థిక సాయం అందించారు. మండలంలోని సముద్రాల గ్రామంలో నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి జీడి యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీఎస్పి సీనియర్ నాయకులు నల్ల రమేష్ హాజరై మాట్లాడారు. గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గౌరవ అధ్యక్షులుగా చిలువేరు యాకన్న, జలగం ప్రవీణ్, గుండె నాగరాజు, అధ్యక్షులుగా చేరుపెల్లి రాములు, ఉపాధ్యక్షులుగా భాస్కుల రమేష్, ప్రధాన కార్యదర్శి గుండె రమేష్, కోశాధికారి అరుణ్ కుమార్, కార్యదర్శులు నాగరాజు, చెరుపల్లి వెంకటేష్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





సంక్షిప్త వార్తలు............

మే డేను జయప్రదం చేయాలి

యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు బాపు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు అన్ని కులాలు, మతాలకు అతీతంగా జరుపుకునే మేడేను యావత్ కార్మిక లోకం జయప్రదం చేయాలని యువైఎఫ్ఐ(యువజన బారత సమైక్య) రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో కార్మిక సంఘాలను కోరారు. ప్రధాని నరేంద్రమోదీ సర్కార్ 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి స్వాతంత్ర్యం కంటే పూర్వమే కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల్ని కాలరాస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పరిస్థుతుల్లో కార్మికులు మరో మేడే పోరాటానికి సిద్ధం కావాలన్నారు.

బాధిత చిన్నారికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

నవ తెలంగాణ దినపత్రికలో ఇటీవల 'పేదింటి బిడ్డకు పెద్ద కష్టం' అనే శీర్షికన కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. కథనానికి తాడిచెర్ల గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రజలు స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థికంగా చేయూతనివ్వడానికి ముందుకొచ్చారు. వారి వంతు సహాయం అందిస్తున్నారు. తాడిచెర్ల గ్రామానికి చెందిన గాధనవేన రమ-తిరుపతి దంపతులు ఆరేళ్ళ కూతురు సాహితీ లివర్ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ ప్రకాష్ రావు, వార్డు సభ్యుడు బండి స్వామి తోపాటు పలువురు శుక్రవారం ఆర్థిక చేయూతనిచ్చారు. దాతలు ముందుకు వచ్చి చిన్నారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.



చెల్పూర్ లో వాహనాల తనిఖీ

నవతెలంగాణ -గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలో చిట్యాల సీఐ వేణు చందర్, ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ వాహన ధృవీకరణ పత్రాలు లేకుండా వాహనాలు నడపవద్దన్నారు. నెంబర్ ప్లేట్లు తప్పకుండా ఉండాలన్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం నేరమన్నారు. అనంతరం డ్రంకన్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎవరు మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు.



సూరారంలో డ్రైడ్రే ప్రోగ్రాం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి సూరారం గ్రామంలో శుక్రవారం డ్రై డే ప్రోగ్రాం నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపుల నిలువ ఉన్న నీటిలో థిమోపాస్ చల్లించారు. గ్రామం లో పలువురికి షుగర్ పరీక్షలు చేసి వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. అలాగే ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారి రక్త నమూనాలు సేకరించి మందులు పంపిణీ చేయడం జరిగింది. వ్యక్తి గత పరిశుభ్రత, పరసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్వైజర్ మసుఖ్ అలీ హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, కనకదుర్గ, శైలజ పాల్గొన్నారు



కోట గుళ్ళు గోశాలకు దాణ వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు వేముల ప్రశాంత్ అశ్విని దంపతుల కుమారుడు వేదాక్షణ్ జన్మదిన సందర్భంగా శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రెండు దాణా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మునునూరు నరేష్ వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. గోశాలకు దాన బస్తాలను అందజేసిన ప్రశాంత్ అశ్విని దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.



ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శలు

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టు చేరి సంపత్ కుటుంబాన్ని మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి శుక్రవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన చేరి సంపత్ కుటుంబాన్ని, తాటి చెట్టు పై నుండి పడి ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన గుర్రం గణేష్ (గట్టయ్య)ను, అనారోగ్యంతో మృతి చెందిన వేణువంకా గణేష్ కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకులు కనకం తిరుపతిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హరికృష్ణ, చింతల రమేష్ , యువనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





అకాల వర్షంతో రైతన్నకు తీవ్ర నష్టం

నవతెలంగాణ- తాడ్వాయి

అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. యాసంగి పంటలపై వరుణుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. తాడ్వాయి మండలంలో గత రెండు రోజుల కురిసిన అకాల వర్షాల కారణంగా కాల్వపల్లి గ్రామంలో వందలాది ఎకరాలు నేల రాలి రైతులు తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టింది. కాల్వపల్లి రైతులు యాసంగి పంట పొలాలు మొత్తం నాశనం అయిపోయాయి. వరి ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. దీంతో ఏం చేయాలో తెలియక రైతులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ మనోవేదన గురవుతున్నారు. పంట నష్టం కావడంతో ఎలా బతకాలంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులను ఉన్నతాధికారులను కోరుతున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి : పీఏసీఎస్ డైరెక్టర్ యాషాడపు మల్లన్న

గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా మండలంలో యాసంగి వరి, మొక్కజొన్న, మిర్చి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలి. నష్టపరిహారం ఎకరాకు రూ.50 వేలు ప్రతి రైతుకు అందించాలి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం వాటిల్లుతోంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలి.

ప్రజలకు నాణ్యమైన కంటి పరీక్షలు చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి
డాక్టర్ అల్లెం అప్పయ్య



నవతెలంగాణ- ములుగు

కంటి వెలుగు కేంద్రాలలో ప్రజలకు నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాయిని గూడెంలోని ఇంచర్ల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంను చివరి రోజు సందర్భంగా శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆశాలు కంటి వెలుగు శిబిరానికి 18 సంవత్సరాల పైబడిన వారిని తరలించాలని, వైద్య సిబ్బంది నాణ్యమైన కంటి పరీక్షలు నిర్వహించాలని, దృష్టిలోపాలు ఉన్నవారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వాలని, అవసరమైన వారికి ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ చేయాలని ఆయన తెలిపారు. ఇంతవరకు ఇంచర్ల కంటి వెలుగు శిబిరంలో 18 సంవత్సరములు పైబడి ఉన్నవారు 1549కి గాను 1463 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని,ఇందులో 133 మందికి దగ్గర చూపు దృష్టి దోషాలు కలవారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరిగిందని, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కొరకు 140 మందికి ఆర్డర్ చేయడం జరిగిందని, 11 మంది లబ్దిదారులకు ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్ వితరణ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అంధత్వ నివారణ కొరకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. సోమవారం నుండి ఇదే కంటి వెలుగు బందము బరిగలపల్లి గ్రామంలో లో పెట్టాలని తెలిపారు. కంటి వెలుగు క్యాంపుకు సంబంధించిన సమాచారము ముందస్తుగా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజన్న, కార్యదర్శి విజయేందర్, వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, ఆప్టోమెట్రిస్టు వినయ్, డాటా ఎంట్రీ ఆపరేటర్ మమత, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వెంకటాపూర్ ములుగు, బూరుగుపేట గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరంను తనిఖీ చేశారు. బూరుగుపేట గ్రామంలో 18 సంవత్సరాలు పైబడిన జనాభా 1300గాను 925 మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 141 మందికి దగ్గర చూపు దృష్టి దోషాలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కొరకు ఆర్డర్ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఈరోజు కంటి వెలుగు శిబిరాలలో మొత్తం పరీక్షించిన వారు 1369 మంది, కంటి వెలుగు క్యాంపులు నిర్వహించినవి 11, రీడింగ్ గ్లాసెస్ వితరణ చేసినవి మొత్తం 146, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ వితరణ చేసినవి 10891, ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఆర్డర్ చేసినవి 42 అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి
గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-రేగొండ

అకాల వర్షాలతో ఇటీవల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో మొక్కజొన్నవరి పంటలను ఆయన పరిశీలించి మాట్లాడుతూ ఆరుగలం రైతులు కష్టపడి పండించిన పంటలు చేతికందే సమయంలో అకాల వర్షాలు ఈదురుగాలులతో పంటలు నేలవాలి దెబ్బతిన్నాయన్నారు. మొక్కజొన్న వరి మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని దెబ్బతిన్న పంటలను రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఎకరానికి రూ.50వేల నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు యిప్పకాయల నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు గూటోజు కిష్టయ్య, మొట్టే కిరణ్ పటేల్, కౌడగాని తిరుపతి, నాగపురి శ్రీధర్, నాగపురి మొగిలి, సామ్యేల, నాయకులు ఉన్నారు.

ఓటర్ సవరణకు దరఖాస్తు చేసుకోవాలి

నియోజకవర్గం సహాయ ఓటర్ నమోదు అధికారి,
తాహసిల్దార్ సత్యనారాయణ స్వామి

నవతెలంగాణ -ములుగు



ఓటరు వివరాలను డోర్ టు డోర్ పరిశీలించి, ఏవైనా సవరణలు ఉంటే ఫాం 8 ను దరఖాస్తు చేయాలని 109 నియోజకవర్గ ఓటర్ నమోదు సహాయ అధికారి, ములుగు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి తెలిపారు. ములుగులో శుక్రవారం బూత్ లెవల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 1 జనవరి,01 ఏప్రిల్, 01 జులై, 01 అక్టోబర్ నాలుగు తేదీల ఆధారంగా ఓటర్ల జాబితా సప్లిమెంట్ ముద్రణ గురించి, ములుగు నియోజకవర్గంలోని ఫోటో సిమిలర్ ఎంట్రీస్ పునః పరిశీలన గురించి సమీక్షించి 5.01.2022 నుండి 05.01.2023 మధ్య జరిగిన తొలగించిన జాబితాలను పరిశీలన చేయాలని అన్నారు. ఏవేని తప్పిదాలు ఉంటే ఫారం 6 అప్లై చేయాలని అన్నారు. బిఎల్ఓ అప్లికేషన్ 3.2 వెర్షన్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. మీ పరిధిలో ఓటర్లందరిని ఓటరుగా నమోదు చేయాల్సిందిగా బూత్ లెవల్ అధికారులకు సూచించారు. ఓటరు జాబితాలో సరి చూడాలని ,ఓటరు జాబితాలో ఒకే ఇంటి నెంబర్ లో 6/10/15/20/100 కి పైగా గల ఓటర్ల వివరాలను డోర్ టు డోర్ పరిశీలించాలన్నారు. ఏవేని సవరణలు ఉంటే ఫారం 8 అప్లై చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు డిప్యూటి తహసిల్దార్ ఎలక్షన్ కె విజయకుమార్,ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొనన్నారు.

నిందితుడికి ఏడాది సాధారణ జైలు శిక్ష

నవతెలంగాణ - ములుగు

ములుగు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కుమారి జాబిశెట్టి సౌఖ్య పిఎస్ మంగపేట కు చెందిన కేసులో నిందితుడు పులిగుండం గ్రామానికి చెందిన తాటి మహేష్ 487,380 ఐపిసి సెక్షన్ల కింద నేరము రుజువైనందున 1 సంవత్సరం సాధారణ శిక్ష, 100 రూపాయలు జరిమానా శుక్రవారం విధించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ పావని కేసు వాదించగా, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, ఎస్సై బి ఓంకార్ యాదవ్, ఏఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో బానోత్. కిషన్ మంగపేట కోర్టు కానిస్టేబుల్ సాక్షులను ప్రవేశపెట్టారు. ఈఆ కేసులో పరిశోధన అధికారి, ఎస్సై తహర్ బాబా కేసు పరిశోధన చేశారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన శనిగరం రాజిరెడ్డి కి మంజూరైన రూ.24,000 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం బొమ్మాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లచ్చిరెడ్డి, ఆర్ఎంపీ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, వార్డ్ మెంబర్ మధుసూదన్ రెడ్డి, యూత్ నాయకులు రంజిత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నిధులు కేటాయింపు పట్ల మైనార్టీల హర్షం

నవతెలంగాణ - కాటారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మైనార్టీ అభ్యున్నతి కోసం ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, జిల్లా జడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ నిధులు మంజూరు చేయించడం పట్ల మైనార్టీ నాయకులు శుభ్రకారం హర్ష వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మస్జీద్ ప్రెసిడెంట్ షేక్ అమీర్ ,కో ఆప్షన్ అజీజ్ మాట్లాడుతూ.. ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం మంథని ఎమ్మెల్యే నిధులు రూ.15 లక్షలులు, జడ్పీ నిధుల ద్వారా రూ.15 లక్షలు గారేపల్లి మసీదు, కబ్రిస్తాన్ (స్మశాన వాటిక) అభివద్ధి కోసం నిధులు మంజూరు చేయించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ ఇమామ్ సిద్ధిక్, మస్జిద్ క్యాషియర్ షేక్.నసీర్, ఎండి సాదిక్, హబీబ్, రషీద్, బషీర్, రహీం, లడ్డు తదితరులు పాల్గొన్నారు.



సేవలాల్ మహారాజ్ కమ్యూనిటీ హాల్ మంజూరు పట్ల హర్షం

నవతెలంగాణ -మహాముత్తారం

శ్రీ శ్రీ సద్గురు సవాలాల్ మహారాజ్ బంజారా కమ్యూటీ హాల్ మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేయించడం పట్ల పెగడపల్లి తండావాసులు హర్షం చేశారు. శుక్రవారం దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మహాముత్తారం మండలం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జయశంకర్ జిల్లా లింగమల్ల శారద దుర్గయ్య, ఎంపీపీ రత్నం శుభద్ర సడవలి సహకారల మేరకు మహాముత్తారం మండల్ యువజన నాయకులు జాటోత్ వంశీ రాజ్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు.

కేటీఆర్‌ను కలిసిన జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ - ములుగు



రాష్ట్ర పురపాలక శాక మంత్రి,బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రతినిధుల ప్లీనరీ సమావేశ అనంతరం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ములుగు నియోజకవర్గం పరిధిలోని పలు సమస్యల గురించి, చేపట్టాల్సిన అభివద్ధి పనులు, ఇతర అంశాల గురించి మంత్రి కేటీఆర్ తో చర్చించారు. జడ్పీ చైర్మన్ వెంట ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ పాల్గొన్నారు.



నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : బీజేపీ

నవతెలంగాణ-కాటారం

అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, మంథని నియోజక వర్గం ఇంఛార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కాటారం, గారెపల్లి గ్రామాలకు చెందిన సుమారు 100 మంది బీజేపీ పార్టీలో శుక్రవారం చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్‌లు పెట్టి ఇరువురు తిట్టుకోవడం తప్ప మంథని ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఎంటీ అని ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, మంథని ప్రాంతంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో సునీల్ రెడ్డి నాయకత్వంలో పని చేయాలనే ఆకాంక్షతో బీజీపీలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వినర్ నాంపల్లి రమేష్, కాటారం మండల బీజెపీ పార్టీ అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, కాటారం మండల బీజెపీ పార్టీ ప్రధాన కార్యదర్శి పూసల రాజేంద్ర ప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బోయిని నారాయణ, సీనియర్ నాయకులు బోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్, బూడిద తిరుపతి, చీదురాల మధుకర్ రెడ్డి, టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్

నవతెలంగాణ - ములుగు

రబీ పంటలు చేతికి వచ్చిన దశలో తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అకాల వర్షాలు వడగండ్లతో జిల్లా చేతికి వ్యాప్తంగా రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చిన దశలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధరతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు సాకుగా చూపి విరుగుడు, తేమ శాతం ,నాణ్యత లోపం పేరుతో ధరలో కోత విధించి రైతులకు గిట్టుబాటు ధర రాకుండా నష్టాలపాలు చేసిందన్నారు. ధాన్యం అమ్ముకున్న రైతుల ఖాతాలో సొమ్ము జమ చేయటంలో జాప్యం జరిగిందన్నారు. ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా పెరిగిన వ్యవసాయ ఖర్చులతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా సాగు రైతులకే అందేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

రెడ్డిగుడిలో హనుమాన్ భక్తుల పూజలు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని కాకతీయుల నిర్మించిన రెడ్డి గుడిలో శుక్రవారం హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన హనుమాన్ భక్తులు



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును పాలకుర్తికి చెందిన హనుమాన్ భక్తులు శుక్రవారం మంత్రి ఎర్రబెల్లిని శాలువాతో సత్కరించారు. మే 5వ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నటువంటి హనుమాన్ శోభాయాత్రకు హాజరుకావాలని కోరారు. స్పందించిన మంత్రి ఎర్రబెల్లి హనుమాన్ శోభాయాత్రకు తప్పకుండా హాజరవుతానని తనవంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తానని తెలిపారు.

వేసవి దుక్కులతో అధిక లాభాలు

చీడపీడల నివారించవచ్చు - అధిక పంట దిగుబడి - సకాలంలో విత్తనాలు వేసుకునే అవకాశం

నవతెలంగాణ-తొర్రూరు

సాగు ఆరంభంలో చేసే కొన్ని పనులు దిగుబడిపై ప్రభా వం చూపుతాయి. అటువంటి వాటిలో వేసవి దుక్కులు ప్రధానం. వేసవి దిక్కుల వలన కలిగే ప్రయోజనాలపై 'నవతెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం.

పోషకాల పెంపు : వేసవిలో గడ్డి పొదలను పగలగొట్టడం వలన మొక్కల వేరు వ్యవస్థ లోపలికి చొచ్చుకొని వస్తాయి. వేరు వ్యవస్థ నేలలోకి బాగా విస్తరించడం వలన మొక్కల ఎదుగుదలకు కావాల్సినంత తేమ, పోషకాలు సమకూరుతాయి. దీంతో నాణ్యమైన దిగుబడి వస్తుంది. పంటలకు మేలు చేసే సూక్ష్మ జీవుల చర్యలను కూడా అభివృద్ధి పరిచేందుకు ఈ వేసవి దుక్కులు తోడ్పడతాయి.

కలుపు నివారణ : లోతు దుక్కుల వలన పొలంలో ఉండే మొండి జాతి కలుపు మొక్కలైన గరిక, తుంగ ఇతర దుంపలతో సహా పెకిలించవచ్చు. దీంతో అవి ఎండిపోయి కలుపు సమస్య తగ్గుతుంది.

పురుగుల నిర్మూలన : తొలకరి వర్షాలు పడిన వెంటనే భూమిని లోతుగా దున్ని కింది నేలను పైకి వచ్చేటట్లు చేయడం వలన వివిధ పురుగుల గుడ్లు, ప్యూపాలు సూర్య రశ్మి తాకిడికి చనిపోతాయి. వేసవి దుక్కుల వలన వారిపై రుణం ఆశించే కాండం తొలిచే పురుగు, మొక్కజొన్న లో వచ్చే పురుగుల ఉధతిని తగ్గించవచ్చు.

తెగుళ్ళ నివారణ : భూమిలో ఉండి సాగు శాలలో పైరును ఆశించే వివిధ రకాల శిలీంద్రాలు వేసవిలో చేపట్టే లోతు దుక్కుల వలన ఎండ తాకిడికి చనిపోతాయి. తర్వాత పంట కాలంలోనూ తెగుళ్ల తీవ్రత తగ్గుతుంది. వివిధ పంటల్లో వచ్చే ఎండు తెగుళ్లను వేసవి దుక్కుల వలన తగ్గుముఖం పట్టించవచ్చు.

ఇతర జాగ్రత్తలు : ప్రాథమికంగా వేసవితుక్కుల వలన తొలకరిలో పడే వర్షపు నీరు నేలలోకి బాగా ఇంకి భూగర్భ నీటిమట్టం పెరుగుతుంది. దీంతోపాటు నేలలో హేమ నిల్వ శాతం వృద్ధి చెందుతుంది. నీరు బాగా ఇంకడం వలన నేల గుల్ల బారి విత్తనం నాటేందుకు అనుకూలంగా మారుతుంది. తద్వారా మొలక శాతం పెరుగుతుంది. ముందు పంట తెగుళ్లు, చెత్త ఆకులు నెలలో కలిసి సేంద్రియ పదార్థంగా మారి నేల సారవంతం అవుతుంది.

రైతులకు అవగాహన కల్పించాలి
ధరావత్ నాగ, రైతు, జలాల్పురం



వేసవి దుక్కులతో కలిగే ప్రయోజనాలపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి. గ్రామ సభలు నిర్వహించి సాగులో తీసుకోవాల్సిన సలహాలు, సూచనలు రైతులకు తెలియజేయాలి. అవగాహన లేక రైతులు నష్టపోతున్నారు.



మంచి ఫలితాలు వస్తాయి : కుమార్ యాదవ్, మండల వ్యవసాయ శాఖ అధికారి, తొర్రూరు



వేసవి దిక్కులతో వర్షాకాలంలో మంచి ఫలితాలు వస్తాయి. లోతుగా దుక్కులు దున్నుకునేందుకు రైతులు ఆసక్తి చూపాలి. వేసవి దుక్కులతో పొలంలోని చీడపీడ పురుగులు నశిస్తాయి. పంట దిగుబడి పెరుగుతుంది. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలి.

గుంతను పూడ్చేసి గుణపరాల్లతో కొట్టినట్టుంది



నవతెలంగాణ-బచ్చన్నపేట

గుంతను పూడ్చి గుణపరాల్లతో కొట్టినట్లుగా వాహన దారుల తిప్పలుగా తయారు చేశారు. వివరాలలోకి వెళితే బచ్చన్నపేట మండల కేంద్రంలోని జాతీయ 365 బి రహదారి బస్టాండ్ నుండి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వరకు సుమారుగా అఫ్ కిలోమీటర్ రోడ్డు గత ఏడాది నుండి పూర్తిగా గుంతల మయం కావడంతో నిత్యం వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈగుంతలను పూడ్చేందుకు అటు సంబంధిత అధికారులు గానీ, ఇటు గ్రామ పాలకులు గాని పట్టించు కోకపోవడం విచారకరం. కాగా బుధవారం మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఉన్న రెండు మూడు గుంతల వద్ద సంబంధిత కాంట్రాక్టర్ ఆ గుంతలలో కొంతమేరకు నాసిరకం ఇసుక కలిపిన కంకరతో పూడ్చడంతో గుంతలు కూడినప్పటికీ నాసిరకము పనుల వల్ల కంకర తేలి వాహన దారులు బండ్లు నడుపుతుండడంతో కంకర పై నుండి స్లిప్పయి పడుతున్న సంఘటనలు చేసుకున్నాయి. దీనితో వాహన దారులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ కంకర పై నుండి భారీ వాహనాలు వెళుతున్న క్రమంలో రోడ్డు సైడ్ ఉన్న వ్యాపారస్తుల దుకాణాల్లోకి చేరి షాపుల ధ్వంసం తో పాటు వినియోగదారుల తాలలు పగులుతున్నాయని వ్యాపారస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జీపీ కార్మికుల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచాలని టీ.జీ.కే.ఎస్.యూ మండల అధ్యక్షుడు కాసాని అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను అందించి, వేతనాల పెంపునకు చర్యలు తీసుకోవాలన్నారు. జీపీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పంచాయతీ కార్మికుల యూనియన్లతో కలిసి మే 5 నుండి సమ్మె చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుమన్, కార్యదర్శి దేవా, కోశాధికారి కళ్యాణ్, సహాయ కార్యదర్శి రమేష్, నాయకులు దేవేందర్, కుమారస్వామి, ప్రమీల, వెంకటమ్మ, యాకయ్య, ఎల్లమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు ఊడుస్తూ వివోఏలు వినూత్న రీతిలో నిరసన



నవతెలంగాణ-గార్ల

స్వయం సహాయక పొదువు సంఘాలలో విధులు నిర్వహిస్తున్న వివో ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వివోఏల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరుకున్న సందర్భంగా పట్టణ పురవీధులలో రోడ్లు ఊడ్చుతూ వినూత్న రీతిలో నిరసను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న వివోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా రెండు వారాల నుండి అందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉమా, అనిత, నాయకులు మనోహర్, అరుణ, వీరలక్ష్మి, సరిత, లతా, కల్పన, మంగ్యి, విజయకుమార్, సురేష్ ,వెంకటేష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చీకటాయపాలెంలో గ్రామంలో శుక్రవారం సర్పంచ్ బూర్గుల సరోజన-వెంకన్న, ఎంపీటీసీ అలివేలు సోమన్నలతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు .రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని, బాధితులకు కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అక్కడే కళ్ళజోడును అందించడమే కాకుండా అవసరమైన వారికి కంటి ఆపరేషన్లకు సిఫారసు చేసి వారికి సంబంధిత ఆస్పత్రుల్లో పంపించాలని అధికారులకు సూచించారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు సబ్ సెంటర్లో నమోదు చేసుకొని కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సబితా రాణి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తండా కిష్టయ్య. నాయకులు చీదురాల కృష్ణమూర్తి, చిదురాల చంద్రయ్య, అంబర్ ఖాన్ రాజబాబు, మనోజ్ కిషోర్, ఉప సర్పంచ్ గజ్జి రాధ,వార్డు మెంబర్లు అంజయ్య,మల్లయ్య, దుండి వీరన్న, భూపతి వీరన్న, తండా అశోక్, తండ రామస్వామి, పులి రాంచందర్, ఆరోగ్య సిబ్బంది మల్లేశ్వరి, ప్రేమలత, ఆశ వర్కర్ రజిత, ఉమా,అంగన్వాడీ టీచర్స్ సైదమ్మ, అరుణ, గ్రామపంచాయతీ కారోబార్ తండా లింగమూర్తి, గ్రామపంచాయతీ సిబ్బంది గౌస్ రమేష్, శ్రీను పాల్గొన్నారు.

రెజ్‌లర్ల ఆందోళనకు మద్దతు

నవతెలంగాణ-మహబూబాబాద్

క్రీడా నైపుణ్యతతో దేశ,విదేశాలలో అనేక ఆటలు ఆడి గెలిచిన క్రీడాకారిణులకు వేధింపులు ఆపాలని దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనకు దిగిన రెజ్లర్లకు పూర్తి మద్దతునిస్తున్నామని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళ క్రీడాకారుల పట్ల వివిధ సందర్భాలలో వేధింపులు,అసభ్య ప్రవర్తనలకు పాల్పడ్డ బిజెపి ఎంపీ,జాతీయ క్రీడా సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ పై చర్య తీసుకోవాలని రవి కోరారు. జనవరి నెలలో ఆందోళన నిర్వహించిన రెజ్లర్లకు నాటి ప్రభుత్వం, అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి దోషులను శిక్షిస్తామని ఇచ్చిన హామీ నీటీ మీద రాతలా మారిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భేటీ పడావో... బేటి బచావో... అంటూన్నారని, మరోవైపు స్వయానా పార్లమెంట్ సభ్యుడు మాపై వేధింపులకు గురి చేశాడని మొత్తుకున్న స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. దేశ అత్యున్నత కోర్టు వేధింపులకు కారకుడైన పార్లమెంటు సభ్యుడి బ్రిజ్ భూషణ్ పై ఎఫ్ఐఆర్ నమోదు ఎందుకు చేయలేదని వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదన్నారు. నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర క్రీడా శాఖ మంత్రి తమ పదవికి రాజీనామా ఇవ్వాలని ఆయన అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ రాజకీయ ఆధిపత్యం కోసం క్రీడాకారుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన వ్యక్తులను వెనకేసుకొ రావటం అంటే ప్రజా ద్రోహమైన చర్య అని ఆయన అన్నారు. దేశభక్తి,మహిళల పట్ల బాధ్యత అంటూ గావు కేకలు పెట్టే ప్రధాని మోడీ మంత్రి వర్గంలోని మహిళా మంత్రులు ఈ అమానవీయ సంఘటనలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో రోడ్లమీద నిరసన తెలియజేస్తున్న రెజ్లర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. అధికారాన్ని కాపాడుకోవడం కోసం ఎలాంటి నీచమైన పనులకైనా తెగిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజలు ప్రజాస్వామ్యవాదులు క్రీడాకారులు తీవ్రంగా నిరసించాలని ఆయన కోరారు. మోడీ విధానాలపై పోరాడుతున్నామని మీడియా ఫోజులు పెడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం దీనిపై ఎందుకు ఉద్యమించడం లేదని ఆయన ప్రశ్నించారు.ఎంక్వయిరీ కమిటీ చైర్మన్‌గా ఉన్న పి.టి.ఉష ఆందోళన చేస్తున్న రెజ్‌లర్లపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇంకా ఈ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య, ఐఎఫ్‌టియు నాయకులు దొడ్డ రాజు, మనోజ్ పాల్గొన్నారు.



తీరు మారని కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అధికారానికి దూరమై దశాబ్దం కావస్తున్నా కాంగ్రెస్ సంస్కృతిలో ఎలాంటి మార్పు రాలేదు. నాయకులు కూడా ఇంకా తేరుకోలేదు.పార్టీలోని నాయకుల వ్యవహార శైలి గాజు సీసాలో కప్పల కథను గుర్తుకు తెస్తోంది. రచ్చ రచ్చ చేసుకుంటూ బజారున పడుతున్నారు. పార్టీ అధినాయకులు ఈ ప్రాంతానికి వచ్చినప్పుడైనా గప్‌చుప్‌గా తమ పనులు తాము చేసుకుంటారా అంటే వారి ముందే తమప్రతాపాన్ని చూపించుకునే ప్రయత్నం చేస్తుంటారు. సిఎల్పి లీడర్ భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర జనగామ నియోజకవర్గానికి చేకురుంటున్న వేళ పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి. ఒకరినొకరు సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించుకునే స్థాయికి చేరుకున్నారు. సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన నాయకులకు పార్టీలో తమ స్థాయి, స్థానం ఏ పాటిదో తెలిసి ఉండదు. ఒకప్పుడు జనగామ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లాలో ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నాయకుల తీరుతో గుడ్డి దీపంలా తయారయ్యింది. పిసిసి సభ్యులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటించగా పొన్నాల లక్ష్మయ్యను సస్పెండ్ చేస్తున్నట్లు మరో వేదికపై సీనియర్ కార్యకర్తలు ప్రకటించి సంచలనానికి తెరతీసిన విషయం అందరికి తెలిసిందే.

గెలిచే అవకాశాలను వదులుకుంటారా..?

ప్రస్తుతం జనగామ నియోజకవర్గంలో అధికార పార్టీలో ఉన్న పరిస్థితులను అవకాశంగా తీసుకొని కాంగ్రెస్ నాయకులంతా సమన్వయంతో ముందుకు సాగితే పార్టీ గెలిచే అవకాశముందని భావిస్తున్నారు. అధికారపార్టీలో అభ్యర్థి మార్పు పై ఆ పార్టీలోనే కార్యకర్తలు ఆసక్తికరంగా చర్చించుకుం టున్న వేళ ఎదుటి వారి బలహీనలను అవకాశాలు గా మల్చుకోవల్సిన కాంగ్రెస్ నాయకులు రోడ్డున పడుతుండడం పట్ల కార్యకర్తలు ఆందోళనలను వ్యక్తం చేస్తున్నారు. గెలిచే అవకాశాలను తమ నా యకులు వదులుకుంటున్నారని చెబుతున్నారు. ఎదుటి వారి బలహీనతలపై దెబ్బ కొట్టాల్సిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమలో తామే కొట్టుకుంటూ నవ్వినోడి ఎదుట బోర్లా పడుతున్నారంటున్నారు. ఎవరో పని కొట్టుకొ ని వచ్చి ఓడించాల్సిన అవసరం లేకుండా వారి చర్యలే పార్టీ ని ఓడిస్తున్నాయంటున్నారు. ఇంత కాలం మూడు వర్గాలు గా ఉన్న జనగామ కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల కోసం సర్దుకుంటుందనే పరిస్థితుల్లో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వర్గాలు ఒకరి పై ఒకరు కారాలు, మిరియాలు నూరుకున్నారు.

డీసీసీ ప్రకటిస్తే పరిష్కారం దొరకదా..?

రాష్ట్రంలో జిల్లా పార్టీ కమిటీలను ప్రకటిస్తున్న సమయంలో ఇక్కడ నెలకొన్ని వర్గ విభేదాల కారణంగా జనగామ డిసిసిని ప్రకటించకుండా టిపిసిసి వాయిదా వేసింది. ఇక్కడే అగ్గికి ఆజ్యం పోసినట్లైంది. ప్రస్తుతం పిసిసి ప్రకటించిన డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి కొనసాగుతున్నారు. పొన్నాల వర్గానికి మన్‌సాన్‌పల్లి లింగజీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఇందులో ఎవరిని అధికారికంగా గుర్తించాలో అంతుబట్టడం లేదు.ఇంత కాలం పొన్నాలకు, జంగా రాఘవరెడ్డిలకు వేరు వేరు వర్గాలతో పాటు వేరు వేరు పట్టణ కమిటీలు, వేరు వేరు మండల కమిటీలు పని చేస్తుండేవి. పొన్నాల వర్గానికి పార్టీ పట్టణ అధ్యక్షులుగా ధర్మపురి శ్రీనివాస్ ఉండగా జంగా వర్గానికి చెంచారపు బుచ్చిరెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు, చిర్ర సత్యనారాయణరెడ్డి మండల పార్టీ అధ్యక్షులుగా వ్యవహరించే వారు. పొన్నాల వర్గానికి మండల పార్టీ అధ్యక్షులుగా కొన్నె మహేందర్‌రెడ్డి పని చేసే వారు. ఒకే మండలానికి ఒక్కో నాయకునికి ఒక్కో కమిటీ కొలువుదీరింది. ఇది అందరికి తెలిసిందే. ఇంత జరుగుతున్నా అధిష్టానం ఈ విషయంలో ఏమి చేయలేకపోయింది. దీంతో ఇక్కడి నాయకులు క్రమ శిక్షణ అనేదే మర్చిపోయారు. వీలైనంత త్వరగా ఇక్కడి డిసిసిని పిసిసి ప్రకటిస్తే వర్గ విభేదాలకు కొంత పరిష్కారం లభించే అవకాశముంది.

అయోమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు

కాంగ్రెస్‌లో అంతా అయోమయమే..?

జనగామ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో అంతా అయోమయంగా మారింది. దీంతో నాయకులు, కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు. వారందరిని ఏకతాటిపై నడిపించే నాయకులు పుష్కలంగా ఉన్నా వారిలోనే సమన్వయం కొరవడింది. పార్టీ అధిష్టానం కొంత కఠినంగా వ్యవహరించి జనగామలో ఏక నాయకత్వానికి అవకాశం కల్పించినప్పుడే ఇటువంటి గందరగోళ పరిస్థితులు సమసిపోయే అవకాశముంది. బహుళ నాయకత్వాలున్న చోట క్రమ శిక్షణ అనే మాటకు అవకాశం ఎక్కడ ఉంటుంది. నాయకులు పాద యాత్రలు చేస్తున్న సమయంలోనే అయినా నాయకులు కొంత సమన్వయం పాటించాల్సిన అవసరముంది. లేని పక్షంలో ఇలాగే వర్గ వైషమ్యాలు భగ్గుమంటాయి. ఒక్కో సారి శాంతి భద్రతల సమస్యకు కూడా దారి తీయవచ్చు. జనగామ నియోజకవర్గంలోనే కాదు జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కూడా బహుళ నాయకత్వాలే ప్రస్తుతం కొనసాగుతున్నాయి.

పార్టీని పట్టించుకోని పొన్నాల : మెరుగు



తెలంగాణ రాష్ట్ర వచ్చినప్పటి నుండి జనగామలో పార్టీని, కార్యకర్తలను పట్టించుకోకుండా మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య హైదరాబాద్‌కే పరిమితమయ్యారని. మండల పరిషత్‌ను గెలుచుకునేందుకు రెండు పర్యాయాలు అవకాశం వచ్చినప్పటికీ అధికార పార్టీకి లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని యశ్వంతాపూర్ మాజీ సర్పంచ్, ప్రస్తుత ఎంపిటిసి మెరుగు బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. తాను 2006 నుండి రాజకీయాల్లో ఉన్నానని, 2013లో, 2018లో జరిగిన ఎంపిటిసి ఎన్నికల సమయంలోను పొన్నాల లక్ష్మయ్య స్వంత పార్టీ ఎంపిటిసిలను పట్టించుకోలేదని పేర్కొన్నారు.

దాంతో రెండు సార్లు జనగామ మండల పరిషత్‌ను టిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుందన్నారు. పార్టీకి, ప్రజలకు, కార్యకర్తలకు దూరమైన పొన్నాల వర్గం మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని సస్పెండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

గ్రామ గ్రామాన మేడే ఉత్సవాలు నిర్వహించాలి

సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్



నవతెలంగాణ-తొర్రూరు

పెయింటర్స్ వర్కర్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా నాయకులు బొల్లం అశోక్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ తొర్రూరు మండల గౌరవ అధ్యక్షులుగా జమ్ముల శ్రీనివాస్, అధ్యక్షులుగా మంగళపల్లి నాగరాజు, కార్యదర్శిగా దాసరి సైదులు, ఉపాధ్యక్షులుగా పందుల మహేష్, యాసాని లక్ష్మణ్, వేల్పుగొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ధర్మారపు పరుశరాములు, డి.సతీష్, బండ వీరస్వామి, గౌరవ సలహాదారులుగా మహంకాళి చంద్రయ్య, వల్లంల అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీకి కార్మికులందరూ లేబర్ ఇన్సూరెన్స్ కార్డు తీసుకునే విధంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు అందరికీ అవగాహన కల్పించి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. కార్మికులందరూ మే డే ఉత్సవాలను గ్రామ, గ్రామాన జరుపుకోవాలని వారు పిలుపు నిచ్చారు. అనంతరం పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ నూతన మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మంగళపల్లి నాగరాజు, దాసరి సైదులులు మాట్లాడుతూ మా పై నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు మీనమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ మండల కమిటీని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మే 2న బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి సమావేశం

నవతెలంగాణ-పాలకుర్తి

మే 2న బిఆర్ఎస్ సోషల్ మీడియాతో పాటు యువజన విభాగం నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నవీన్ మాట్లాడుతూ మే 2న జరిగే సోషల్ మీడియా, యూత్ విభాగం నియోజకవర్గ సమావేశాన్ని మండల కేంద్రంలో గల బషారత్ గార్డెన్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు వై.సతీష్ రెడ్డిలు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ జోగు గోపి, సోషల్ మీడియా మండల ప్రధాన కార్యదర్శి పసులాది ప్రశాంత్,మండల యూత్ నాయకులు పసుల వెంకటేష్, పాలకుర్తి పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు రేగుల కృష్ణ, చిలువేరు గణేష్, అనంతోజు హరీష్, దిలీప్, గడ్డం హరికృష్ణ, లీలిన్, శ్రవణ్, చింటు, జలగం నాగరాజు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రణాళిక బద్ధంగా త్రాగునీరును అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసిలోని అదనపు కలెక్టర్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వరంగల్ నుండి వచ్చిన పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణితో కలిసి అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా మిషన్ భగీరథ త్రాగునీటి నిర్మాణ పనులు ప్రణాళిక బద్ధంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని జోన్ 1,3,5 లలో జరుగుతున్న త్రాగునీటి నిర్మాణ పనులను సమీక్షిస్తూ ట్యాంక్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంటింటికి నల్లాలు ఏర్పాటు చేయాలని పనులు సకాలంలో పూర్తి చేసేందుకు కూలీల సంఖ్య పెంచుకోవాలన్నారు.ఏజెన్సీ చేపడుతున్న పనులను అధికారులు పర్యవేక్షిస్తూ రోజువారి పనుల ప్రగతిపై నివేదికలు అందించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ డిఈ ఉపేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ పనులను సమీక్షించిన పీసీసీఎఫ్

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ పిసిసిఎఫ్, కంప పథకం ముఖ్య కార్యనిర్వహణాధికారి లోకేష్ జైస్వాల్, ఐఎఫ్ఎస్ శుక్రవారం మండలంలో పర్యటించారు. జిల్లాలో అటవీశాఖ చేపట్టిన వివిధ పనులను పరిశీలించి సమీక్షించారు. అటవీశాఖ చేపట్టిన ప్లాంటేషన్లు, నర్సరీలు, చెక్ డ్యామ్‌లు, నీటి కుంటలు, ఇతర పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఖాల వన్యప్రాణి అభయారణ్యంలో నిర్మించిన వాచ్ టవర్లను ప్రారంభించారు. వన్యప్రాణుల సంతతి అభివృద్ధికి గడ్డిభూములు, నీటి సౌకర్యాల పెంపుకు కృషి చేయవలసిందిగా కోరారు. బయ్యారం, ఇనుగుర్తిలో సిబ్బంది వసతి భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జోన్ ముఖ్య అటవీ సంరక్షణాధికారి డి. భీమా నాయక్, జిల్లా అటవీ శాఖాధికారి టి.రవికిరణ్, మహబూబాబాద్, గూడూరు డివిజనల్ అటవీ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రోటోకాల్ పాటించని జెడ్పీ చైర్మన్..!

స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం శూన్యం
స్వగ్రామం రాజవరం ప్రజా ప్రతినిధులకే సమాచారం కరువు
అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామంటున్న చిల్పూర్ ఎంపీపీ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఆయనొక అధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ స్థాయిలో ఉండి, తన స్థానిక మండల కేంద్రమైన చిల్పూర్‌లో జరిగే అధికారిక కార్యక్రమాలల్లో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత, స్థానిక సర్పంచులు, ఎంపిటిసీలకు సమాచారం ఇవ్వకుండా తన ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఎంపిపి ఆరోపిస్తోంది. సీఎం కేసీఆర్ గ్రామ స్థాయి నుంచి ప్రతీ ఒక్కరినీ కలుపుకుని ప్రభుత్వ కార్యక్రమాల్లో, అటు పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేలా జాగ్రతలు వహిస్తూ, ఆత్మీయ పలకరింపు పేరిట గ్రామ స్థాయిలో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నారు. అందుకు భిన్నంగా స్వయంగా జెడ్పీ చైర్మన్ స్వంత మండలంలో ఇలాంటి పరిస్థితులు రావడం భాహటంగానే చర్చనీయాంశమైంది. ఇటీవల మండలంలోని వెంకటేశ్వర పల్లె గ్రామంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం శూన్యమనే చెప్తున్నారు. శుక్రవారం మండలంలోని రాజవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మారేపల్లి తిరుమల క్రిష్ణా మోహన్ రెడ్డి, ఎంపీటీసీ లలితా శ్యామ్ కుమార్ రెడ్డిలు కూడా హాజరు కాలేదు.ఇలా క్రమ,క్రమంగా ఆమండలంలో స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం లేకపోవడం, ఈ మధ్య జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్లీనరీ సమావేశానికి కూడా స్థానికుడు, జిల్లా స్థాయి నాయకుడు తమను పట్టించుకున్నాపాపాన పోలేదని, తన ఇష్టారీతిన జెడ్పీ చైర్మన్ వ్యవహరిస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. జెడ్పీ చైర్మన్ వ్యవహార శైలిపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని అంటున్నారు.

ఆధునిక పద్ధతులతోనే అధిక దిగుబడులు

వ్యవసాయ సహాయకులు డాక్టర్ ఉమారెడ్డి

నవతెలంగాణ-గూడూరు

ఆధునిక పద్ధతులతోనే అధిక దిగబడును వస్తాయని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్.ఉమారెడ్డి అన్నారు. మండలంలోని బొద్దుగొండ రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల, రావ్ విద్యార్థుల ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బుద్దుగొండ క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా విద్యార్థులు వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల ప్రదర్శన ద్వారా బిందు సేద్యం, సమగ్ర వ్యవసాయం, వరిలో వెదజల్లే పద్ధతి, పుట్టగొడుగుల పెంపకం, వివిధ పంటలలో కొత్త రకాల ప్రదర్శన గూర్చి రైతులకి అవగాహన కల్పించారు. ఇట్టి వ్యవసాయ ప్రదర్శన, రైతుసదస్సులో ముఖ్య అతిధిగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ ఉమా రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అధిక దిగుబడులు సాధించాలంటే విద్యార్థుల ప్రదర్శించిన కొన్ని పద్ధతులు పాటిస్తూ, సమగ్ర వ్యవసాయ విధానలైన పశువులు, కోళ్ల పెంపకం ద్వారా రెట్టింపు ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో కెవికె మల్యాల ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎస్.మాలతీ, జిల్లా వ్యవసాయ అధికారి బి.ఛత్రు నాయక్, వ్యవసాయ సహాయక అధికారి సూర్య నారాయణ, ఇంచార్జ్ ఏడి డాక్టర్ వెంకన్న, గూడూరు మండల వ్యవసాయ అధికారి అల్లె రాకేష్, మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.